DATE: 19-08-2022
RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 121
పేజీలు - 08
వెల: రూ 5/-

శుక్రవారం
19 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



అత్యాచార దోషులను ఎలా విడుదల చేస్తారు
సుప్రీం జోక్యం చేసుకోవాలి
5లో



ఘనంగా జగిత్యాలలో వజ్రోత్సవ
ఫ్రీడమ్ కప్ క్రీడల ముగింపు కార్యక్రమాలు....
5లో



## మహిళలకు పుతిన్ బంపరాఫర్

10 మంది పిల్లలను కంటే రూ.13 లక్షలు..!

న్యూఢిల్లీ,అగస్టు18: కొన్ని దేశాలు జనాభా పెరిగిపోతుందని ఆందోళన చెందుతుంటే.. మరికొన్ని దేశాలు జనాభా తగ్గిపోతుందని అప్రమత్తం అవుతున్నాయి.. జనాభా తగ్గిపోతుండటంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆందోళన చెందుతున్నాడు. అందుకే జనాభా

## రాయ్‌ఘడ్ తీరంలో ఆయుధాలతో బోటు

- తీరానికి కొట్టుకు రాగా బయటపడ్డ ఆయుధాలు
- అప్రమత్తం అయి దర్యాప్తు చేపట్టిన మహారాష్ట్ర పోలీసులు
- ప్రమాదమేమీ లేదన్న మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్

ముంబై,అగస్టు18: బీచ్‌లో ఏకే47 ఆయుధాలు ఉన్న ఓ బోటు కనిపించడం కలకలం రేపింది. దీనిపై మహారాష్ట్ర రాయగఢ్ పోలీసులు చర్యలు చేపట్టారు. . జిల్లా వ్యాప్తంగా హైఅలర్ట్ జారీ చేశారు. మహారాష్ట్ర రాయగఢ్ జిల్లాలోని పర్యటక ప్రాంతమైన హరిహరేశ్వర్ బీచ్ వద్ద ఏకే47 ఆయుధాలు కలిగిన పడవ కనిపించడం కలకలం రేపింది. సముద్ర తీరంలో ఈ బోటు కనిపించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అందులో మూడు ఏకే 47 ఆయుధాలు ఉన్నట్లు వెల్లడించాయి. దీంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. జిల్లా వ్యాప్తంగా హైఅలర్ట్ జారీ చేశారు. సముద్రంలో కనిపించిన బోటుముంబయికి 190 కిలోమీటర్ల దూరంలో ఉన్న శిరివర్ధన ప్రాంతంలో పలువురు స్థానికులు ఈ పడవను గుర్తించారు. బోటులో సిబ్బంది ఎవరూ లేరని చెప్పారు. అనంతరం స్థానికులు ఈ సమాచారాన్ని పోలీసులకు చేరవేయగా.. అధికారులు అప్రమత్తమయ్యారు. రాయగఢ్ ఎస్పీ అశోక్ దుధే, ఇతర సీనియర్ అధికారులు ఘటనాస్థలికి మిగతా 2లో..

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తం

- కేసీఆర్ కుటుంబ పాలనపై ప్రజలు తిరగబడతారు
- సర్వాయి పాపన్న తరహాలో ప్రజల తిరుగుబాటు
- బీజేపీ ఎంపీ, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు లక్ష్మణ్



హైదరాబాద్,ఆగస్ట్18:
తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బిజెపి ప ÷-రభుత్వం ఏర్పాటు చేసి ప్రధాని మోడీకి కానుకగా ఇస్తామని బీజేపీ పార్లమెంటరీ బోర్డు, పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సభ్యుడు ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. తెలంగాణలో అవినీతి పాలన నడుస్తోందని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబ పాలనకు, కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలన్నారు. బీజేపీతో కలిసి తెలంగాణ వాదులు, మేధావులు, యువత, ప్రజలు టీఆర్ఎస్ పై పోరాటం సాగించాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా నందనం కృపాకర్ రాసిన మరో ఛత్రపతి మన తెలుగు దళపతి పుస్తకాన్ని మిగతా 2లో..

# దిగజారుడుతనం

కాళేశ్వరంపై కేంద్రానికి ద్వంద్వనీతి

నచ్చితే ఒక విధం.. నచ్చకపోతే మరో విధానమా
కేంద్రం అవినీతిని ఎండగట్టడంతో తట్టుకోలేక పోతున్నారు
కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులను ఇచ్చింది కేంద్రమే
పార్లమెంట్‌లో అవినీతి జరగలేదని చెప్పిన కేంద్రం

- కేంద్రమంత్రిపై మండిపడ్డ హరీశ్ రావు
- అవినీతి ఆరోపణలను ఖండించిన మంత్రి
- వారిది నోరా.. మోరీయా అంటూ మండిపాటు

హైదరాబాద్,అగస్టు18:
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాట్లాడుతున్న కేంద్ర మంత్రులపై ఆయన మండిపడ్డారు. టీఆర్ఎస్ఎల్పీలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి షెకావత్ బాధ్యతరాహిత్యంగా రాజకీయాల కోసం విలువలను తుంగలో తొక్కుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాట్లాడారు. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వ నిజస్వరూపాన్ని ఎండగడుతున్నారు. దాంతో బీజేపీ నేతలకు కడుపు మండుతోంది. అంతకు ముందు మెచ్చుకున్న నోళ్లతోనే పుచ్చిపోయిన మాటలు మాట్లాడుతున్నారు. కాళేశ్వరానికి కితాబిచ్చిన వారే ఇప్పుడు మతలబు ఉందంటున్నారు. మిగతా 2లో..



## మునుగోడుపై తనప్రమేయం లేకుండానే నిర్ణయాలు

- స్టార్ కాంపెయినర్ బాధ్యతలు ఇస్తే నిలబడతా
- పార్టీ వ్యవహారాలపై సోనియాతో మాట్లాడుతా: కోమటిరెడ్డి
- సోనియా అపాయింట్‌మెంట్ కోరిన కోమటిరెడ్డి, శశిధర్ రెడ్డి



హైదరాబాద్,అగస్టు18:
మునుగోడు ఉపఎన్నికలో పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా బాధ్యతలు అప్పగిస్తే ప్రచారం చేస్తానని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.అయితే తన ప్రమేయం లేకుండానే కాంగ్రెస్ నేతలు కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరికి వారు సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ దక్షిణ తెలంగాణ వివక్ష చూయిస్తున్నారని ఆరోపించారు.
చౌటుప్పల్, గుడిమల్కాపురం రోడ్డును ఆరు నెలల క్రితం అడిగితే పట్టించుకోలేదని..ఇప్పుడు ఉపఎన్నిక వస్తుందని హడావిడిగా రోడ్డు వేస్తున్నారని అన్నారు. ఈ రోడ్డు కాంట్రాక్టర్ సీఎం కేసీఆర్ కు బంధువని చెప్పారు. సీఎం ఫాంహౌస్ చుట్టూ 600 కోట్లతో 3 నెలల్లో రోడ్లు వేస్తే..ఈ చిన్న రోడ్డును వేయడానికి ఏడాది పట్టిందని కోమటిరెడ్డి అన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల్లో రోడ్లు బాగుంటాయి కానీ మిగితా నియోజకవర్గాల్లో ఎందుకుండయని మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో మర్రి వ్యాఖ్యల కలకలం




- అన్నీ సర్దుకుంటాయన్న రేణుకా చౌదరి
- మర్రిని ఏ విషయం బాధించిందో అని అనుమానం
- అయినా పార్టీలో ఇలాంటివి మామూలేనంటూ కొట్టివేత
- పార్టీ సీనియర్ల పట్ల మర్రి వ్యాఖ్యలు సరికాదన్న అద్దంకి దయాకర్

హైదరాబాద్,ఆగస్ట్18: కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి వ్యవహారం కాక రేపుతోంది. రాజగోపాల్‌రెడ్డి తరవాత మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌లో ఆందోళన మొదలయ్యింది. ఈ క్రమంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాను కలిసేందుకు మిగతా 2లో..

## ఇంధన ఎక్స్ఛేంజీలకు కేంద్రం లేఖ!

డిస్కమ్‌లతో లావాదేవీలు నిలిపివేత
13 రాష్ట్రాల్లోని 27 డిస్కమ్‌లపై ప్రభావం
విద్యుత్ ప్లాంట్లకు పేరుకుపోయిన బకాయిలు
13 రాష్ట్రాల్లో విద్యుత్‌కు అంతరాయం?!



హైదరాబాద్,అగస్టు18:
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడుతో సహా దాదాపు 13 రాష్ట్రాలలో విద్యుత్తు అంతరాయం ఏర్పడే ప్రమాదం ఏర్పడింది. ఎందుకంటే.. విద్యుత్ ప్లాంట్లకు పేరుకుపోయిన బకాయిలు చెల్లించనందుకు ఈ చర్యలు తీసుకున్నారు. వాటిని చెల్లించే వరకు విద్యుత్ ఎక్స్ఛేంజీలలో కొనుగోలు , అమ్మకాలు నిషేధించబడ్డాయి. డిస్కమ్‌లు , జెన్‌కోలు బకాయిలు చెల్లించనందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ రూపొందించిన నిబంధనల ఫలితంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ చర్యల కారణంగా ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ లో మార్పులు చోటుచేసుకున్నాయి. పవర్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ స్టాక్ గురువారం బిఎస్ఇలో దాదాపు 3.6 శాతం క్షీణించి ఒక్కొక్కటి రూ.166.35 వద్ద ముగిసింది. కొత్త లేట్ పేమెంట్ సర్‌ఛార్జ్ నిబంధనల ప్రకారం ఈ చర్య ఆగస్టు 19 నుండి వర్తించనుంది. జెన్‌కోలకు రాష్ట్ర డిస్కమ్‌ల పెండింగ్ బకాయిల మొత్తం రూ.5,085 కోట్లుగా ఉంది. మిగతా 2లో..

## భాజపాతో బలప్రదర్శనకు కేసీఆర్ సిద్ధమా?

తెరాస గూండాగిరి చేస్తోంది
తెరాస చేయించే దాడులకు భాజపా భయపడదు
జనగామ సభలో బండి సంజయ్



జనగామ: పోలీసులను అడ్డుపెట్టుకుని తెరాస గూండాగిరి చేస్తోందని, తెరాస చేయించే దాడులకు భాజపా భయపడదని బండి సంజయ్ అన్నారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా జనగామలో నిర్వహించిన సభలో బండి సంజయ్ మాట్లాడుతూ.. ఎర్రవాళ్లను, పచ్చవాళ్లను ఎవరిని తెచ్చుకున్నా తాము భయపడేది లేదన్నారు. భాజపాతో బల ప్రదర్శనకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. భాజపా హిందూ ధర్మం కోసం పనిచేస్తుందని, పేదల కోసం అవసరమైతే గూండాగిరి చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో కేంద్రం నిధులు ఉన్నాయని వివరించారు. భాజపా ఏ మతానికి, ప్రాంతానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. 80శాతం మంది ఉన్న హిందువులంతా ఓటు బ్యాంకుగా మారితేనే దేశాన్ని కాపాడుకోగలమన్నారు. ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## ప్రజానాడి




## సోనియాకు మాత్రమే ఏజెంట్‌ని

ఇంకెవరికీ ఏజెంట్‌ను కాదు
మర్రి శశిధర్‌రెడ్డి వ్యాఖ్యలపై మాణిక్కం ఠాగూర్ మండిపాటు
పార్టీ ముఖ్యనేతలతో మాణిక్కం ఠాగూర్ సమావేశం

హైదరాబాద్,ఆగస్ట్18: తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ కెప్టెన్ మాత్రమేనని చెప్పారు. పార్టీకి నాయకులు కాదు.. పార్టీనే ముఖ్యమని అన్నారు. కాంగ్రెస్ లో నేతల మధ్య విభేదాలు, శశిధర్ రెడ్డి వ్యాఖ్యలు, ప్రియాంకా గాంధీ రాక తదితర విషయాలపై ఠాగూర్ స్పందించారు. ఇక ఠాగూర్ రేవంత్‌రెడ్డికి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారంటూ మిగతా 2లో..

## నన్నెందుకు దూరం పెడుతున్నారో నాకే తెలియదు

- బీజేపీ రాష్ట్రనాయకత్వంపై విజయశాంతి అసంతృప్తి
- నేనెప్పుడూ టాప్‌లోనే ఉంటానని వ్యాఖ్యలు

హైదరాబాద్,అగస్టు18: భాజపా రాష్ట్ర నాయకత్వంపై మాజీ ఎంపీ, ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర నాయకత్వం తనను నిశ్శబ్దంలో ఉంచిందని మిగతా 2లో..

## మహిళలకు పుతిన్ బంపరాఫర్

మొదటిపేజీ తరువాయి..

పెంచేందుకు ఓ వినూత్న పథకాన్ని తీసుకొచ్చారు.. కొత్త స్కీమ్ ప్రకారం పది మంది పిల్లల్ని కనడం, వారిని బతికించగలిగితే.. ఆ తల్లులకు ఒకేసారి 13,500 పౌండ్లు అంటే.. భారత కరెన్సీ ప్రకారం రూ.13 లక్షల సాయం అందిస్తామని ప్రకటించారు.. "వీర మాతృమూర్తి" –"ఆదర్శ మాత" పథకాన్ని ప్రవేశపెట్టారు పుతిన్%ా% రష్యాలో జనాభా పెరుగుదలే లక్ష్యంగా పలు ప్రోత్సాహకాలు ప్రకటించారు.. అనేక ఇతర ప్రోత్సాహకాలలో ఆర్థిక ప్రోత్సాహకం ఒకటిగా ఉంది.. రష్ లో తరిగిపోతున్న జనాభా పెరిగేలా పలు చర్యలు, ప్రోత్సాహకాలను ప్రకటించారు అధ్యక్షుడు పుతిన్. ఉక్రెయిన్‌తో యుద్ధం, కోవిడ్ మహమ్మారి కారణంగా పెద్ద సంఖ్యలో సంభవించిన మరణాలే రష్ లో జనాభా తరుగుదుల సంక్షోభానికి ప్రధాన కారణంగా అంచనా వేస్తున్నారు.. గత్యంతరం లేకనే ఈ వినూత్న పథకానికి పుతిన్ శ్రీకారం చుట్టారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.. పెద్ద కుటుంబాలున్నవారు పెద్ద దేశ భక్తులని ఉద్బోధిస్తున్నారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్ – రష్యా యుద్ధంలో సుమారు 15 వేల మంది సైనికులు మరణించినట్లు అంచనా వేస్తున్నారు.. మరోవైపు, ఈ ఏడాది మార్చి నుంచి రష్యాలో విపరీతంగా కరోనా కేసులు పెరిగిపోయాయి.. పెద్ద సంఖ్యలో కరోనా పేషెంట్లతో రష్యాలోని ఆస్పత్రులు నిండిపోతున్నాయి.. గత రెండేళ్లలో రష్యాలో పెద్ద సంఖ్యలో కరోనా మరణాలు సంభవించాయని చెబుతున్నారు. మొత్తంగా రష్యాలో జనాభా పెరుగుదలపై దృష్టి పెట్టింది ప్రభుత్వం.. 10 మంది పిల్లలను కనడంతో పాటు, వారిని బతికించగలిగితే, తల్లులకు ఒకేసారి 13,500 పౌండ్లు ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టారు.. అయితే, 10 మంది లేదా అంతకు మించి పిల్లలను కని, పెంచాలని ఎవరనుకుంటారు.!? అనేక ఇతరత్రా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలు కూడా ఇమిడి ఉన్నాయి కదా? అని ప్రశ్నిస్తున్నారు సామాజిక విశ్లేషకులు.. వాస్తవానికి రష్యా ఎదుర్కుంటున్న జనాభా సమస్యను అధిగమించేందుకు 1990 నుంచి అప్పుడప్పుడు జనాభా పెరిగేలా పలు దఫాలు ఇలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని నిపుణులు చెబుతున్నారు.. ఇక, ఇప్పుడు ఎక్కువ మంది పిల్లలను కనేలా రష్యా మహిళలను ప్రోత్సాహిస్తూ పుతిన్ చర్యలు తీసుకుంటున్నారు.

## రాయ్‌ఘడ్ తీరంలో ఆయుధాలతో బోటు

మొదటిపేజీ తరువాయి..

చేరుకొని.. బోటును తమ అధీనంలోకి తీసుకొన్నారు. తనిఖీలు చేయగా.. బోటులో మూడు ఏకే 47 రైఫిళ్లు, కొన్ని బుల్లెట్లు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై మరింత దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పడవ లభించిన చుట్టుపక్కల ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, ఈ బోటు ఆస్ట్రేలియాకు చెందిన ఓ వ్యక్తిదని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. సముద్ర ప్రయాణం మధ్యలోనే బోటు ఇంజిన్ దెబ్బతిందని, అందులో ఉన్నవారిని కొరియాకు చెందిన మరో పడవ కాపాడిందని వివరించారు. పడవ సగం ధ్వంసమైంది. సముద్రంలో ఆగిపోయిన బోటు.. భారీ అలలకు తీరానికి కొట్టుకొచ్చింది. త్వరలో పండగల సీజన్ ఉంది కాబట్టి పోలీసులు, అధికారులను అప్రమత్తం చేశాం. యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ సైతం దీనిపై దృష్టిసారించింది. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలకు సమాచారం అందించాం. అవసరమైతే అదనపు బలగాలు రంగంలోకి దించుతాం. తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలను తీసుకుంటున్నాం. పరిణామాలు ఏవైనా తేలికగా తీసుకోం' అని ఫడణవీస్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో మర్రి వ్యాఖ్యల కలకలం

మొదటిపేజీ తరువాయి..

ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,మర్రి శశిధర్ రెడ్డిలు అపాయింట్‌మెంట్ కోరారు. రాష్ట్రకాంగ్రెస్ పరిస్థితులను వివరించాలని వారు చూస్తున్నారు. ఇదిలావుంటే మర్రి ఆవేదనపై రేణుకా చౌదరి స్పందించారు. మర్రి శశిధర్ రెడ్డి ఓపికగా ఉండే వ్యక్తి అని ఆ పార్టీ నేత రేణుకా చౌదరి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయనకు ఏదో మనసుకు బాధ అనిపించి మాట్లాడి ఉంటారని చెప్పుకొచ్చారు. శశిధర్ రెడ్డి సమస్య సర్దుకుంటుందని తెలిపారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా ఏదైనా ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. పార్టీలో మమ్మల్ని అవమానించే వారు ఎవరు లేరు. అవమానిస్తే దుమారం ఎలా లేపాలో మాకు కూడా తెలుసు. ఖమ్మం లో నన్ను ఎదుర్కునే మొనగాడు లేడు అని ఆమె తెలిపారు. కాంగ్రెస్ నుంచి రాజగోపాల్ రెడ్డి వెళ్లడం బాధాకర మన్నారు. మునుగోడులో కాంగ్రె గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ఇలాంటివి సహజం అన్ని సర్దుకుంటాయని చెప్పారు. బీజేపీలో కూడా చాలా సమస్యలు, నేతల మధ్య విబేధాలు ఉన్నాయని రేణుకా చౌదరి పేర్కొన్నారు. ఇదిలావుంటే కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి పార్టీ పెద్దలపై చేసిన వ్యాఖ్యలు సరికావని పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. తనను అన్నందుకు బాధపడను కానీ పీసీసీపై, మాణికం ఠాగూర్‌పై అలా మాట్లాడటం సీనియర్ నేతకు తగదని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్‌లో కల్లోలానికి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూరే కారణమంటూ ఆ పార్టీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ తాజాగా స్పందించారు. పీసీసీ, మాణికం ఠాగూర్ గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని, పార్టీ గౌరవాన్ని తగ్గించే విధంగా మాట్లాడడం సరికాదని హితవు పలికారు. తాము చేసిన వ్యాఖ్యలను పెద్దవి కాకుండా సద్దుమణిగే విధంగా చేయాల్సిన వారు, పార్టీకి సలహాలు ఇవ్వాల్సిన సీనియర్లే ఇలా చేయడం సరికాదన్నారు. భాజపా, ఆరెస్సెస్ చేస్తున్న కుట్రల్లో కాంగ్రెస్ పావులుగా మారుతున్నట్లుగా అనిపిస్తోందని అద్దంకి వ్యాఖ్యానించారు. పీసీసీని ఇలా అంటే పార్టీకే నష్టమని.. ఏదైనా ఉంటే చూసుకోవడానికి పీసీసీ, ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీలు ఉన్నాయని చెప్పారు. తనపైనా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో స్పందిస్తున్నాని, రేవంత్ రెడ్డి చెప్తే కాదని అద్దంకి అన్నారు. పార్టీ గౌరవం తగ్గేలా మాట్లాడటం సరికాదు. ఏదన్నా ఉంటే క్రమశిక్షణ కమిటీ చూస్తుంది. ఒక సీనియర్ నాయకుడిగా ఇలా మాట్లాడటం సరికాదు. నన్ను అన్నందుకు బాధపడను.. కానీ పీసీసీపై, మాణికం ఠాగూర్‌పై అలా మాట్లాడటం మీకు సరికాదని అద్దంకి దయాకర్ అన్నారు. అంతకుముందు బుధవారం మర్రి శశిధర్ రెడ్డి.. రేవంత్‌రెడ్డి, మాణికం ఠాగూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఆ ఇద్దరు నేతలు అధిష్ఠానానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ పార్టీకి నష్టం కలిగించే పనులు చేస్తున్నారన్నారు. అందరినీ సమన్వయం చేసుకుని ముందుకుసాగేలా దిశానిర్దేశర చేయాల్సిన మాణికం ఠాగూర్.. రేవంత్‌రెడ్డికి సహకరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కోమటిరెడ్డి సోదరుల విషయంలో రేవంత్‌రెడ్డి వ్యవహరించిన తీరు సరిగా లేదన్నారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్రంగా కలత చెందుతున్నానని, తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితిని చూడలేదని శశిధర్‌రెడ్డి ఆవేదన చెందారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తం

మొదటిపేజీ తరువాయి..

లక్ష్మణ్ ఆవిష్కరించారు. గౌడన్నలకు సర్దార్ సర్వాయి పాపన్న 372వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిజాం, మొగలాయిల తరహా పాలన చేస్తున్నారని అన్నారు. మహ్మదీయుల ఆగడాలు, అకృత్యాలపై పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మొగలాయిలు, నిజాం రజాకార్ల అరాచకాలను ఎదరించారని గుర్తు చేశారు. 13 మాసాలు ఇక్కడి ప్రాంత ప్రజలు కులవృత్తుల అస్త్రాలనే ఆయుధాలుగా మల్చుకుని నిజాం, రజాకార్ల మీద పోరాటం చేశారని చెప్పారు. తెలంగాణ గడ్డమీద స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ , చాకలి ఐలమ్మ , దొడ్డికొమురయ్య వంటి వారి పోరాట ఫలితమని చెప్పారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో టీఆర్ఎస్ ప్రభుత్వంపై తిరగబడాలని ఎంపీ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. కెసిఆర్ కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని,ప్రజలు కూడా కెసిఆర్ పట్ల ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ప్రధాని మోడీ 75వ స్వాతంత్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ వేడుకల్లో ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. స్వాతంత్య సమరయోధుల త్యాగాలు, ఉద్యమ కారుల పోరాటాల గురించి ప్రధాని మోడీ ఎర్రకోట వేదికగా వివరించారని..మోడీ పిలుపునందుకుని కేసీఆర్ నియంత పాలనపై యుద్ధం చేయాలని తెలంగాణ ప్రజలను కోరారు. ఉద్యమకారులు, యువత కలిసి రాష్ట్రంలో మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణలో మరో పోరాటానికి నాంది పలకాలన్నారు. కెసిఆర్ ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ఉద్యోగాల కల్పన,నిరుద్యోగ భృతి, డబుల్ ఇళ్లు, రైతు రణమాఫీ ఇలా అన్నీ మరచిపోయారని అన్నారు. వీటిపై ప్రజలు నిలదీస్తున్నారని లక్ష్మణ్ అన్నారు.

## సోనియాకు మాత్రమే ఏజెంట్‌ని

మొదటిపేజీ తరువాయి..

మర్రి శశిధర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నేను సోనియాకు మాత్రమే ఏజెంట్‌ని, ఇంకెవరికీ ఏజెంట్‌ను కాదని తెలియజేశారు. ఈ మేరకు ఠాగూర్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్లో చాలా మంది సమర్థులైన నాయకులు ఉన్నారు. పార్టీకి నాయకులు కాదు.. పార్టీనే ముఖ్యం. టీపీసీసీ చీఫ్ కెప్టెన్ మాత్రమే. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాకు మంచి



మిత్రుడు. ఇంటికి పిలిచి మరీ బిర్యానీ పెట్టాడు. బీజేపీలో చేరిన వాళ్లే నాపై ఏదైనా మాట్లాడతారు. తెలంగాణలో పార్టీ పరిస్థితుల్ని సోనియా, రాహుల్, ప్రియాంక తెలుసుకుంటున్నారు. ప్రియాంక గాంధీ తెలంగాణకి వస్తా అంటే వెల్కమ్ చెప్తాను. ఇక్కడ నుంచి పోటీచేయాలని రాహుల్, ప్రియాంకను రిక్వెస్ట్ చేస్తే వాళ్లు ఆలోచిస్తారు. తెలంగాణ ఇంఛార్జ్‌గా ప్రియాంక గాంధీ వస్తే సంతోషమే" అన్నారు. ముంపు ప్రాంతాలు, ప్రాజెక్ట్‌ల సందర్శనకు వెళ్తున్న సీఎల్పీ నేతలను, పార్టీ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం దారుణమని మాణిక్కం ఠాగూర్ అన్నారు. ప్రాజెక్టుల సందర్శనకు వెళితే తప్పేంటని ప్రశ్నించారు. ఇక, ఈ రోజు ఉదయం పార్టీ ముఖ్యనేతలతో మాణిక్కం ఠాగూర్ గాంధీ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మునుగోడు ఉప ఎన్నిక, పార్టీ అంతర్గత అంశాలను చర్చించారు. మునుగోడులో కాంగ్రెస్ వ్యూహ ప్రచార కన్వీనర్‌గా ఉన్న మధుయాష్కీ సమావేశానికి గైర్హాజరు కావడంపై మాణిక్కం ఠాగూరు అసహనం వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ వేసి వ్యూహరచన కమిటీలో ఉన్న మధుయాష్కీ.. సమావేశానికి దూరంగా ఉన్నారు. దీనిపై మాణిక్యం ఠాగూర్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ ఎన్నికలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే కమిటీలో కీలక వ్యక్తిగా ఉంటూ.. ఆయన ఈ రకమైన సమావేశానికి దూరంగా ఉండటాన్ని మాణిక్యం ఠాగూర్ తప్పుబట్టినట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే మధుయాష్కీ ఇలా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండటం వెనుక రేవంత్ రెడ్డితో ఆయనకు ఉన్న విభేదాలే కారణమనే వాదన వినిపిస్తోంది. ఈ ఇద్దరు నేతల మధ్య గ్యాప్ పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని.. నిజామాబాద్ జిల్లాలో తనను విమర్శించే కొందరు నేతలకు రేవంత్ రెడ్డి మద్దతు ఇస్తున్నారనే భావన మధుయాష్కీకి ఉందని పార్టీలో టాక్ ఉంది. అంతేకాదు మునుగోడు ఉప ఎన్నిక విషయంలో మధుయాష్కీ ఆలోచన, రేవంత్ రెడ్డి ఆలోచన భిన్నంగా ఉన్నాయనే వాదన కూడా వినిపిస్తోంది. మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం బీసీలకు ఇవ్వాలని మధుయాష్కీ డిమాండ్ చేస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నారని.. కాబట్టి అక్కడ బీసీ నాయకులకు టికెట్ ఇవ్వాలని ఆయన వాదిస్తున్నట్టు సమాచారం.

## దిగజారుడుతనం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రులు షెకావత్, గడ్కరీ, సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ హుస్సేన్ అందరూ అభినందించారు. పార్లమెంట్ సాక్షిగా చెప్పిన నిజాలను ఇప్పుడు అబద్దాలుగా ప్రచారం చేస్తున్నారు. వారిది నోరు అనుకోవాలా? మోరి అనుకోవాలా? అని ప్రశ్నించారు. పూటకో మాట మాట్లాడుతూ.. అవసరం ఉంటే ఓ తీరు.. లేకపోతే ఓ తీరు.. పదవుల కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇప్పుడేమో అవినీతి జరిగిందంటున్నారు.. అనుమతులు, అప్పులు ఇచ్చింది మీరే కదా? డీపీఆర్ తో పాటు అన్ని విషయాలను పరిశీలించాకే అనుమతులు ఇచ్చారు. మీకు నచ్చితే నీతి.. నచ్చకపోతే అవినీతి ఇది బీజేపీ తీరు అని హరీశ్‌రావు మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీఎం కేసీఆర్ అద్భుతంగా పని చేశారని మోదీ పార్లమెంట్‌లో మెచ్చుకున్నారు. ఈ ప్రాజెక్టుకు తానే అనుమతి ఇచ్చాను. తెలంగాణకు గ్రోత్ ఇంజిన్ అయిందని.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గడ్కరీ చెప్పారు. దేశంలో ఏప్రాజెక్టు కట్టినా కూడా దానికి సీడబ్ల్యూసీ అనుమతి తప్పనిసరి. సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ హుస్సేన్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి మెచ్చుకున్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మునిగిపోయింది.. యాసంగి పంటకు నీళ్లు రావని మాట్లాడుతున్న బీజేపీ నాయకులపై రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. 45 రోజుల్లో పంపు హౌజ్‌ల్లో సమస్యలు పరిష్కారమవుతాయని, యాసంగి పంటకు నీరందిస్తాం.. రైతులు రందీ పడాల్సిన అవసరం లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. నిజానికి గోదావరికి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వరదలు వచ్చాయని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గోదావరికి అత్యధికంగా 1986లో వరదలు అధికంగా నమోదు అయ్యాయి. 1986లో 107.5 మీటర్ల వరద గోదావరిలో వచ్చింది. గోదావరి నది చరిత్రలోనే ఈ వరద అత్యధికం. మొన్న గోదావరి నదికి చరిత్రలో ఎప్పుడూ లేనంత వరద వచ్చింది. ఈసారి 108.2 మీటర్ల వరద నమోదైంది. 1986లో వచ్చిన వరద కంటే కూడా 1.2 మీటర్లు ఎక్కువ. ఈ అసాధారణమైన వరద రావడం వల్ల పంపు హౌజ్ రెగ్యులేటర్ వద్దల ఉండే రబ్బర్



సీల్‌లు ఊడిపోయి పంపు హౌజ్‌ల్లోకి నీళ్లు పోయాయి. ఇది దురదృష్టకరం. ఇది ప్రకృతి వైపరీత్యం. ప్రకృతి వైపరీత్యం జరిగినప్పుడు ఇలాంటి ఘటనలు జరుగుతాయి. 2008లో శ్రీశైలంలో వరదలు వచ్చినప్పుడు రోశయ్య సెక్రటేరియట్‌లో పడుకున్నారు. అదొక అసాధారణమైన పరిస్థితి. అప్పుడు శ్రీశైలంలో అన్ని పంపు హౌజ్‌లు కొట్టుకు పోయాయి. అలాంటి ప్రత్యేకమైన పరిస్థితి ఇప్పుడు గోదావరికి వచ్చింది. దానికి బీజేపీ నాయకులు రాక్షస ఆనందం పొందుతున్నారు. ప్రాజెక్టే పోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. గోదావరి నది ఉప్పొంగి ప్రవహించడం వల్ల రెండు పంపు హౌజ్‌ల్లోకి నీళ్లు వచ్చాయి. మొత్తం ప్రాజెక్టే మునిగిపోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారు. నీళ్లు రావు అని మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీవి అన్ని దింపుడు కల్లెం ఆశలే అని చెప్పారు. బ్రహ్మాండంగా యాసంగి పంటకు నీళ్లు ఇస్తాం. రైతులు రందీ పడాల్సిన అవసరం లేదని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### మునుగోడుపై తనప్రమేయం

## లేకుండానే నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నించారు. 350 కోట్లతో పిలాయిపల్లి కాలువ ప్రారంభిస్తానని సీఎం కేసీఆర్ చెప్పగా..అందులో 50 కోట్లు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దోచకున్నారని ఆరోపించారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలో, 20వేల డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తే మునుగోడులో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. కాగా దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కోమటిరెడ్డి అన్నారు. సర్దార్ అనే బిరుదు మొదటగా వచ్చింది ఆయనకేనని చెప్పారు. ఇదిలావుంటే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోనియా గాంధీ అపాయింట్‌మెంట్ కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన సోనియాకు వివరించనున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి.. రాష్ట్ర నాయకత్వానికి మధ్య ఇటీవల జరుగుతోన్న కోల్డ్ వార్ నేపథ్యంలో.. అధినేత్రి అపాయింట్‌మెంట్ కోరటం ప్రాధాన్యత సంతరించుకుంది. తనకు జరుగుతున్న అవమానాల గురించి ఢిల్లీలోనే తేల్చుకుంటానని వెంకట్‌రెడ్డి బహిరంగంగానే చెప్పిన సంగతి తెలిసిందే.పార్టీలో తాజా పరిణామాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు సోనియాగాంధీతో పాటు రాహుల్, ప్రియాంక గాంధీలను కలువనున్నట్లు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మానిక్కం ఠాగూర్‌ల వైఖరిని తప్పుబడుతున్న వెంకటరెడ్డి రాష్ట్రంలో తాజా పరిస్థితులపై పూర్తి స్థాయి నివేదిక ఇస్తానని



తెలిపారు. పార్టీలో చేరికలు, మునుగోడు ఉప ఎన్నికలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర నాయకత్వంపై వ్యక్తమవుతున్న అసంతృప్తి గురించి వివరించనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు కాంగ్రెస్ సీనియర్? నేత మర్రి శశిధర్‌రెడ్డి సైతం సోనియాతో భేటీ అయ్యే యోచనలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఏం జరుగుతుందో అధిష్ఠానానికి తెలియనీయడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్న మర్రి.. తమ ఆవేదనను సోనియాకు వివరించనున్నట్లు సమాచారం. ఇప్పటికే సోనియాగాంధీని, రాహుల్ గాంధీలను కలిసి వివరించేందుకు అనుమతి కోరినట్లు తెలుస్తోంది.రేవంత్‌రెడ్డి, మాణిక్కం ఠాగూర్‌ల గురించి మర్రి శశిధర్ రెడ్డి.. బుధవారం రోజున కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఆ ఇద్దరు నేతలు అధిష్ఠానానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ.. పార్టీకి నష్టం కలిగించే పనులు చేస్తున్నారన్నారు. అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగేలా దిశానిర్దేశం చేయాల్సిన మాణిక్కం ఠాగూర్.. రేవంత్‌రెడ్డికి సహకరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.కోమటిరెడ్డి సోదరుల విషయంలో రేవంత్‌రెడ్డి వ్యవహరించిన తీరు సరిగా లేదని మర్రి మండి పడ్డారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్రంగా కలత చెందుతున్నానని, తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితిని చూడలేదని శశిధర్‌రెడ్డి ఆవేదన చెందారు. ఈ నేపథ్యంలోనే మర్రి సోనియాతో భేటీ అయ్యే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

## ఇంధన ఎక్స్ఛేంజీలకు కేంద్రం లేఖ!

మొదటిపేజీ తరువాయి..

అయితే ఈ చర్యలు తీసుకునే ముందు కూడా ఆయా రాష్ట్రాలను తాము చాలా సార్లు హెచ్చరించామని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్ పంపిణీ సంస్థలు ఒకేసారి ఎక్స్ఛేంజీలలో విద్యుత్ కొనుగోలు, అమ్మకాలు నిరోధించడం మొదటిసారి. అంతక ముందు కేవలం ఒకటి రెండు రాష్ట్రాల్లో మాత్రమే ఇలాంటి



నిషేధం విధించాయి. తర్వాత బకాయిలు చెల్లించడంతో.. వెంటనే తొలగించారు. అయితే ఈ సారి మాత్రం దానికి భిన్నంగా ఒకే సారి 13 రాష్ట్రాలపై ఇలాంటి నిషేధాన్ని విధించింది. %యూూ% నియమాల ప్రకారం.. ఏడు నెలలకు పైగా జెన్‌కోలకు పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే పవర్ ఎక్స్ఛేంజీల నుండి డిస్కమ్‌లు నిషేధించబడతాయి. ఇప్పుడు ఈ 13 రాష్ట్రాలకు చెందిన డిస్కమ్‌లు కొత్త విద్యుత్ (లేట్ పేమెంట్ సర్‌ఛార్జ్) నిబంధనల ప్రకారం బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నారు. అయితే.. వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థన మేరకు పవర్ ఎక్స్ఛేంజీలలో కొనుగోళ్లు, అమ్మకాల ట్రేడింగ్ ను గురువారం రెండు గంటల పాటు పొడిగించారు. నిషేధం విధించిన రాష్ట్రాల్లో ఛత్తీస్‌గఢ్ , మహారాష్ట్ర, కర్ణాటక, జమ్మూ %ఐ% కాశ్మీర్, బీహార్, జార ండ్, మణిపూర్ , మిజోరం, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణలు ఉన్నాయి.

### నన్నెందుకు దూరం పెడుతున్నారో

## నాకే తెలియదు

మొదటిపేజీ తరువాయి..

అవేదన వ్యక్తం చేశారు. పార్టీలో మాట్లాడటానికి అవకాశం ఎందుకివ్వడంలేదో పార్టీ నేతలనే అడగాలని మీడియా ప్రతినిధులకు తెలిపారు. అంతేకాకుండా అసంతృప్తిగా ఉన్నానో లేనో పార్టీ నేతల వద్ద స్పష్టత తీసుకోవాలని సూచించారు. తన సేవలను ఏ విధంగా ఉపయోగించుకుంటారో బండి సంజయ్, లక్ష్మణ్‌లకే తెలియాలని వ్యాఖ్యానించారు. తానెక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. 'నేను అసంతృప్తిగా ఉన్నానో లేదో పార్టీ నేతల వద్ద స్పష్టత తీసుకోండి. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మాట్లాడదామనుకున్నా. లక్ష్మణ్ వచ్చి మాట్లాడారు.. వెళ్లిపోయారు.. నాకేమీ అర్థం కాలేదు. నా సేవలను ఎలా ఉపయోగించుకుంటారో బండి సంజయ్, లక్ష్మణ్‌కే తెలియాలి. పార్టీ బాధ్యతలు ఇచ్చినపుడే ఏమైనా చేయగలం. ఇవ్వకుండా చేయమంటే ఏం చేయగలం? నా పాత్ర ఎప్పుడూ టాప్ పాత్రే. రాములమ్మ ఎప్పుడూ రాములమ్మ పాత్రే. ఉద్యమకారిణిగా అందరి హృదయాల్లో ఉన్నాను. పార్లమెంట్‌లో కొట్లాడిన మనిషిని. నా పాత్ర ఎప్పుడూ బాగానే ఉంటుంది. పాత్ర లేకుండా చేయాలనుకునే వాళ్లను పాతరేస్తే బెటర్‌గా ఉంటుందని అంటూ బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై విజయశాంతి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు యాక్టివ్‌గా లేరంటూ మీడియా అడిగిన ప్రశ్నకు పార్టీ నాయకత్వాన్నే అడగాలంటూ సమాధానం ఇచ్చారు. తాను ఎక్కడ



నుంచి పోటీ చేయాలన్నది పార్టీ నేతల దగ్గర స్పష్టత లేదన్నారు. పార్టీలో మాట్లాడడానికి ఎందుకు అవకాశం ఇవ్వడం లేదో పార్టీ నాయకులనే అడగాలని తెలిపారు. పార్టీలో తనకు పాత్ర లేకుండా చేయాలనుకుంటున్న వారిని పాతరేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను అసంతృప్తిగా ఉన్నానని మీకు కూడా అన్పిస్తోందా? అంటూ అని మీడియాకు ఎదురు ప్రశ్నలు వేశారు. ఫైర్ బ్రాండ్‌ను ఎందుకు సైలెంట్‌లో పెట్టారో బండి సంజయ్, లక్ష్మణ్‌కే తెలియాలన్నారు. పని చెప్తే కదా... పార్టీ పని చేసేది. పని ఇవ్వకుండా చేయమంటే నేనేమి చేయాలి. జాతీయ పార్టీతో ఇబ్బంది లేదు.. రాష్ట్ర నాయకత్వమే ఉపయోగించుకోవటం లేదు. సీనియర్ నేతలను కలుపుకుని పోకుంటే పార్టీకే నష్టం. నా వల్ల పార్టీలో కొందరు నేతలు అభద్రతాభావంతో ఉన్నారు. రాష్ట్ర పరిస్థితులపై జాతీయ నాయకత్వం దృష్టి సారించాలని విజయశాంతి అన్నారు

## వాల్మీకి ఆవాసానికి ఆర్థిక సాయం చేసిన 'అభిజ్ఞ రెడ్డి' తల్లిదండ్రులు

**జగిత్యాల ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న




జగిత్యాల పట్టణం లోని వాల్మీకి ఆవాసానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు విరాళాన్ని అందజేశారు. కరీంనగర్ కు చెందిన దుంపల ఆనంద రెడ్డి జగిత్యాల మండలం టి.ఆర్. నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆనందరెడ్డి- మంజుల దంపతుల కూతురు దుంపల అభిజ్ఞ రెడ్డి కి ఇటీవల బెంగుళూరు లో ఉద్యోగం వచ్చిన సందర్భంగా వాల్మీకి ఆవాసం లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు అయ్యే సంవత్సరం ఖర్చు రూ.లు 40,000/- ఆర్థిక సహాయంగా ఆవాస కమిటీ సభ్యులు కాసిడి లక్ష్మారెడ్డి కి అందించారు. గ్రామీణ నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులను అందిస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతుగా సహాయాన్ని అందించడం ఆనందంగా ఉందని ఆనంద రెడ్డి దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం, దుంపల ప్రభాకర్ రెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చూపిన ఆదర్శ పాఠశాల గొల్లపల్లి విద్యార్థులు

**గొల్లపల్లి ఆగస్టు 18 (ప్రజామంటలు):** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడాపోటీలలో ఆదర్శ పాఠశాల గొల్లపల్లి జట్టు వాలీబాల్ అండర్-17 విభాగంలో మండల స్థాయి విజేతగా నిలిచింది. ఆదర్శ పాఠశాలకు చెందిన భోనగిరి మహేష్ 100 %ు% 200 మీటర్ల విభాగాల పరుగు పందెం పోటీలు రెండింటిలో విజేతగా నిలిచాడు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు శివ,శ్రీధర్,రోహిత్,మహేష్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. విజేతగా నిలిచిన వాలీబాల్ జట్టును, జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రజిత ను పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ తో పాటుగా వైస్ ప్రిన్సిపల్ నగేష్ , ఉపాధ్యాయులు సతీష్ కుమార్, రాజేందర్ మురళీధర్, సంధ్య, రమాదేవి, ప్రియాంక తదితరులు అభినందించారు.




ధర్మపురి మండలం, నక్కలపేట గ్రామంలో శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చల్ల శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాథ యువతి వివాహానికి ఆర్థిక చేయూత

**కథలాపూర్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** ఒక పేదింటి యువతి వివాహానికి పలువురు




దాతలు ఒక్కటై వారికి అండగా నిలిచారు. ఆ యువతి పెళ్లికి 31 వేల రూపాయలను అందజేశారు. దుంపెట చెందిన తోట సహస్ర అనే యువతికి తల్లిదండ్రులు లేరు. ఆ యువతికి సిరిసిల్లకు చెందిన గజేంధర్ తో ఈనెల 20న వివాహం నిశ్చయమైంది. వివాహం వేములవాడ రాజరాజేశ్వ ఆలయంలో వివాహం జరుగనుంది. యువతి విషయాన్ని తెలుసుకున్న మండలానికి చెందిన పలువురితో పాటు, జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. గురువారం నాడు పోగు చేసిన మొత్తాన్ని యువతి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండెటి సురేష్, పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి వంగరి రాజారాం, జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు పులి హరిప్రసాద్, దుంపేట గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు గూడూరు రాజనందం, స్వర్గం ప్రభాకర్, స్వర్గం లక్ష్మణ్, తోట లింగం తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బిజేపి ముడో ప్రజా సంగ్రామ యాత్రకు బయలుదేరిన తరిగొప్పుల నాయకులు.

## అమెరికా మిచిగాన్ సాగినాలో ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**హైదారాబాద్ ఆగస్ట్ 18 (ప్రజా మంటలు):** ఉత్తరమెరికా లోని మిచిగాన్ స్టేట్, సాగినా లో సాయిబాబా విగ్రహ వాయు ప్రతిష్ట చాలా ఘనంగా వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ ప్రతిష్ట కార్యక్రమం లో అఖండ దీపారాధన, అంకురార్పణ, పంచగవ్య ప్రాషణ, వాస్తు మంటపారాధన ల తో పాటు, సాయిబాబా, దత్తాత్రేయ మరియు నవగ్రహ హొమాలను, "బ్రహ్మశ్రీ" భాగవతుల యుగంధర శర్మ (కూచిపూడి) గారి ఆధ్వర్యం లో ముగ్గురు పూజారులు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట లో భాగంగా శ్రీ యుగంధర శర్మ అలంకరించిన సర్వతో భద్రమండల సకల దేవతారాధన విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు సాయి నామ కీర్తనలు, మంత్రోచ్చారణతో సాయి సమాజ్ ఆఫ్ సాగినా ప్రతిధ్వనించింది. జనవరి లో కేవలం నలుగురు స్నేహితులు కలిసి ప్రారంభించిన సాయి బాబా ధ్యాన మందిరం ఎనిమిది నెలల్లో దేవాలయం గా రూపు దిద్దుకునేందుకు చాలా ఆనందంగా ఉందని సాయి సమాజ్ ఆఫ్ సాగినా, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మురళీ గింజుపల్లి అన్నారు. ఈ ఆలయ నిర్వహణ లో ప్రతి రోజు సహకరించిన శ్రీనివాస్ వేమూరి, హరిచరణ్ మట్టుపల్లి, శ్రీధర్ గింజుపల్లి, సాంబశివరావు, కొర్రపాటి, లీలా పాలడుగు, లక్ష్మి మట్టుపల్లి మరియు కృష్ణ జన్మంచి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ సాయి బాబా విగ్రహం ను తన స్వంత ఖర్చులతో రాజస్థాన్ నుంచి తెప్పించిన శ్రీ వేమూరి నీలిమ-శ్రీనివాస్ దంపతులకు భక్తులందరు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఇంకా డాక్టర్ గింజుపల్లి మాట్లాడుతూ%ొ%. ఇక్కడ ప్రతి గురువారం ప్రవాస భారతీయులందరు కలిసి భక్తి శ్రద్దలతో సాయిబాబా హారతులు మరియు భజనలు నిర్వహిస్తున్నామని, ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇంత వైభవం గా జరిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు వందల మందికి అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని శ్రీమతి నీలిమ శ్రీనివాస్ వేమూరి, సెల్వి విష్ణు కుమార్, తనూజ శ్రీనివాస్ వడ్డమాని, మోనికా మహేష్ భుతి, పల్లవి అమిత్ షహసానె,



రోహిణి జితేంద్ర వైద్య, శుభ రఘు మెల్గిరి, కల్పన మురళీ తమ్మినాన, సుజని మురళీ గింజుపల్లి, హేమమాలిని మహేష్ సమతం మరియు నికిత రాహుల్ గుప్త నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో మిచిగన్ లో స్థిరపడ్డ భారత సంతతి వైద్యులు డాక్టర్ కె.పి. కరుణాకరన్-లక్ష్మి, రఘురాం సర్వేపల్లి, నరేంద్రకుమార్, కిశోర్ బాబు- సామ్రాజ్యం కొండపనేని, సుబ్బారావ్-వాణి శ్రీ చావలి, సుబ్రహ్మణ్యం-సుందర యాదం, అనిరుధ్-విద్య భండివార్, విజయా రావ్ ల తో సుమారు ఐదు వందల మంది ప్రవాస భారతీయులు హజరయ్యారు.

## వీఆర్ఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**హుజురాబాద్ ఆగస్టు 18 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రెవెన్యూ కార్యాలయం ముందు వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా గత 25 రోజులుగా విఆర్ఏ లు తమ ప్రధాన సమస్యలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చి అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీఆర్ఏలు చాలామంది పేదలు బడుగు బలహీన వర్గాల బిడ్డలు ఎస్సీ ఎస్టీ బిసి బిడ్డలే ఉన్నారు. కాబట్టి వారి ప్రధాన డిమాండ్లు శిబిరాన్ని మాల మహానాడు నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించి అమలు చేయాలని అర్హత గల వీఆర్ఏలకు కల్పించాలని 50 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన పే స్కేల్ జీవో నెంబర్ ని అమాలు చేయాలని కోరారు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 23 వేల వీఆర్ఏల సమస్యల పట్ల వెంటనే సానుకూల ప్రకటన చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సమ్మెకి మద్దతుగా పాల్గొని సంఘీభావం తెలిపిన వారిలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పాక సతీష్ ,రాష్ట్ర



సహాయ కార్యదర్శి పసుల స్వామి. విఆర్ఏ ల డివిజన్ అధ్యక్షులు మార్క రామన్న ,కార్యదర్శి మొండయ్య, భరత్ రెడ్డి, కరుమల్ల తిరుపతి, శ్రీనివాస్ జ్యోతి స్వప్న రజిత బండారి రవి పాల్గొన్నారు.

## ఫోటో గ్రఫీలో జాతీయ స్థాయికి ఎదిగిన మల్యాల వాసి

- నేడు జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం
- అందానికే అందానిచ్చే ఫోటోలు





**మల్యాల ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** ప్రకృతి అందాలను, సామాజిక జీవన విధానం పై ఫోటోల ద్వారా జీవం పోస్తున్న ఫోటో గ్రఫీ లో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నారు. మల్యాల మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్లు తాము కెమెరాలు బంధించిన ఫోటోలకు జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డులు ప్రశంసలు, మల్యాల లోని గంధం క్రాంతి కుమార్ యువకుడు ఫోటోగ్రఫీ పై వినూత్న రీతిలో తీసిన ఫోటోలు కూడా వివిధ కాంపిటీషన్లో ఎంపికయ్యాయి. ఇతని సోదరుడు గంధం సాయిరాజ్ కూడా పలు దృశ్యాలను కెమెరాలో బంధించి వాటిని జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో ప్రదర్శించగా పలు బహుమతులను అందుకున్నారు. తన తండ్రి సంపత్ ప్రోత్సలం వల్లనే తాము ఫోటోగ్రఫీలో రాణిస్తున్నామని ఈ సందర్భంగా అన్నదమ్ములు క్రాంతి సాయి పేర్కొన్నారు. అందానికే అందం తెచ్చే సామాజిక స్థితిగతులు మోడలింగ్ పిక్టోరియల్ పలు ప్రకృతి అందాలను తమ ప్రతిభతో ఫోటోలు తీస్తూ పలు బహుమతులు ప్రశంసలు పొందుతున్న మల్యాల ఫోటోగ్రాఫర్ల ప్రతిభ పట్ల పలువురు ప్రశంసిస్తున్నారు.

## స్వరాజ్-భారత్‌కే స్వతంత్రత

- సంగ్రామ్ కీ సమగ్ర గాథ
- మెగా సీరియల్ ని తెలుగులో ప్రసారం చేయనున్న దూరదర్శన్
- ఈ నెల 20 నుంచి డీడీ యాదగిరిలో ప్రారంభం

**సికింద్రాబాద్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** దేశం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో 'స్వాతంత్ర్య అమృత మహొత్సవం'లో భాగంగా సమాచార- ప్రసార మంత్రిత్వ శాఖ వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఈ మేరకు స్వరాజ్య సముపార్జన దిశగా దేశం సాగించిన పయనాన్ని ప్రముఖంగా ప్రదర్శిస్తూ 'స్వరాజ్ - భారత్ కే స్వతంత్రత సంగ్రామ్ కీ సమగ్ర గాథ' అనే మెగా సీరియల్‌ని దూరదర్శన్ నిర్మించింది. ఈ సీరియల్ ని తెలుగులో ఆగస్టు 20 నుంచి దూరదర్శన్ హైదరాబాద్ కేంద్రం తమ ఛానెల్ 'దూరదర్శన్ యాదగిరి'లో ప్రసారం చేస్తున్నట్లు దూరదర్శన్ హైదరాబాద్ కేంద్రం డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎన్.వీ.రమణ, డిప్యూటి డైరెక్టర్ సురేఖలు వెల్లడించారు. గురువారం కవాడిగూడలోని సీజీవో టవర్స్ లో ప్రెస్ ఇన్ ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్ట్ 20 నుంచి ప్రతి శనివారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతుందన్నారు. అలాగే ఆదివారం రాత్రి 9.30 గ.లకు, బుధ, శుక్రవారాల్లో ఉదయం 11 గం.లకు పున: ప్రసారం అవుతుందని, ప్రజలు తప్పనిసరిగా చూడాలని, స్వాతంత్ర్య ఉద్యమంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన మనకు తెలియని అనేక మహనీయుల గురించి




ఈసీరియల్ లో తెలపడం జరిగిందన్నారు. 75 ఎపిసోడ్స్ కలిగిన స్వరాజ్ మెగా సీరియల్ 8 ప్రాంతీయ భాషాల్లో అనువాదం చేయబడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీరియల్ మొదటి ఎపిసోడ్ ను ఇటీవలే కేంద్ర మంత్రులతో కలసి న్యూఢిల్లీలో చూశారని తెలిపారు. సమావేశంలో పీఐబీ-సీబీసీ డైరెక్టర్ శృతి పాటిల్, దూరదర్శన్ కేంద్రం ప్రోగ్రామింగ్ ఎగ్జిక్యూటివ్ కె.కామేశ్వరి, పీఐబీ మీడియా, కమ్యూనికేషన్ ఆఫీసర్ వర్గంటి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల ఆందోళన

**హుస్నాబాద్ ఆగస్టు 18 (ప్రజామంటలు):** కోహెడ క్రాసింగ్ వద్ద బుధవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో లింగాల బాలయ్య ,



రాగటి రాజు కారు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడం వల్ల బాధిత కుటుంబాలు ఆందోళనకు దిగాయి. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కలసి రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపైన వాహనాలు నిలిచిపోయాయి. న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని కుటుంబసభ్యులు బంధువులు ఆందోళన చేపట్టారు. అంతలోనే పోలీసులు వచ్చి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**హుస్నాబాద్ ఆగస్టు 18 (ప్రజామంటలు):** రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారుల ఆధిపత్యాన్ని భరించలేక వారి ఆకృత్యాలను



అరాచకారులను సహించలేక తరుష్కుల రజాకారుల పాలనను అంతం ముందుంచి బహుజన రాజ్య స్థాపనకు దిక్కర పతాకాన్ని ఎగురవేసిన తెలంగాణ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 372 వ జన్మదిన వేడుకలు హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న పాల్గొని సర్దార్ పాపన్న చరిత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సై దామోదర్, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**మల్లాపూర్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** సర్దార్ సర్వాయి పాపన్న372



జయంతి వేడుకలు సందర్భంగా చిట్టాపూర్ లో గౌడ సేన యూత్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రామంలో సర్పంచ్ సాయి, ఉప సర్పంచ్ నవిన్ గౌడ్, ఎంపీటీసీ మైస లక్ష్మి, పిఎసిఎస్ చెర్మెన్ మోహన్ రెడ్డి,గౌడ సేన ప్రెసిడెంట్ ప్రణయ్ గౌడ్, రవి గౌడ్, రాజెష్ గౌడ్, నాగరజ్ గౌడ్, రంజిత్ గౌడ్, మనోజ్, యూత్ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన ఇల్లు కూలి వ్యక్తి మృతి

**హన్మకొండ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** జిల్లాలో 8వ డివిజన్



పరిధిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వీధిలో, రావిచెట్టు ప్రాంతంలో తెల్లవారుజామున 4.00 గ. సమయంలో ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలి (ఇంటి నెంబర్ 4-8-84) అరవ సారయ్య మృతి చెందాడు. కార్పొరేటర్ బైరి లక్ష్మీ కుమారి, ప్రభుత్వ అధికారులు, ఎమ్ఆర్ఒ రాజు కుమార్, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఏసోపి శ్రీనివాస్ దృష్టికి, పోలీస్ ఆఫీసర్ లు ఘటన స్థలానికి చేరుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా కార్యదర్శి స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పురాతన భవనాల్లో ఎవరూ ఉండకూడదు అని సూచించారు.

## మెట్ పల్లి లో మున్సిపల్ కౌన్సిలర్స్, అధికారులతో క్రికెట్ పోటీలు

**మెట్ పల్లి ఆగస్ట్ 18 (ప్రజా మంటలు):** మెట్ పల్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్స్, అధికారులతో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు రెండు టీములుతో క్రికెట్ నిర్వహించగా నితిన్ చారిటబుల్ ట్రస్ట్ నుండి ట్రస్ట్



చైర్మన్ మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ మెమొంటోస్ స్పాన్సర్ చేశారు. మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్య నారాయణ, కమిషనర్ సల్వాది సమ్మయ్య లు అవార్డులు బెస్ట్ బౌలర్ గా బాల్క పవన్. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు చిరంజీవి. రన్న ర్ గా కౌన్సిలర్ టీం విజయం సాధించిన మున్సిపల్ అధికారుల టీమ్ల కు మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ మెమొం టోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ,వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్స్ టీం, అధికారుల టీం పాల్గొన్నారు.

# నినాదాలతో దేశాన్ని పరుగెత్తించలేం!

ధరల పెరుగుదల, రూపాయి పతనం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం ఇప్పుడు దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటోందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కావాలి. ప్రధాని మోడీ ఈ విషయాలపై ఎక్కడా మాట్లాడడం లేదు. ఎర్రకోట ప్రసంగంలోనూ వీటి గురించి ప్రస్తావించలేదు. వీటిని ఎలా అధిగమించబోతున్నారో కూడా చెప్పలేదు. గతంలో చెప్పిన వాగ్దానాలేవీ అమలుకాలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగిన చివరి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ మాట్లాడుతూ ప్రస్తావించిన అంశాలు ఏవీ అమలుకాలేదు. ఇప్పుడు కొత్తగా మరో 25 ఏళ్ల దార్శనికత గురించి చెబితే ప్రజలు నమ్ముతారా అన్నది ఆలోచించడం లేదు. తన ప్రభుత్వం సాధించిన విజయాలను,చేపట్టిన సంక్షేమ పథకాలను, సంస్కరణలను ఎంతగొప్పగా చెప్పినా పొయ్యిలో పిల్లి లేవని కుటుంబాలు కోకొల్లలు. ఇన్ని చెప్పిన ప్రధాని మోడీ మన రూపాయికి శస్త్రచికిత్స చేసే విషయాన్ని మరచిపోయారు. రూపాయి రోజురోజుకూ చిక్కి శల్యమవుతున్నా ప్రస్తావించడంలేదు. రూపాయి విలువ పెరగలేదు సరికదా మరింత దిగజారుతున్నా పట్టుకుని నిలపాలన్న తపన కానరావడం లేదు. కనీసం దానిని తాను అధికారం చేపట్టిన నాటి స్థాయికి తీసుకుని వద్దామన్న ప్రయత్నం కూడా జరగడం లేదు. ఈ మాంద్యాన్ని గమనించి అడుగులు వేద్దామన్న చిత్తశుద్ది కానరావడం లేదు. అందుకే మోడీ ఎర్రకోట ప్రసంగంపై ఎక్కడా ఆసక్తి గానీ, ఆయన పిలుపుపై స్పందన గానీ కానరావడం లేదు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి రప్పించడం జరగలేదు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగంపైనా ప్రధాని పెదవి విప్పలేదు. ఇలా సమస్యలు వెన్నాడు తున్నా.. ప్రజలను పట్టించుకోకుండా రానున్న పాతికేళ్ల కాలం 'అమృతకాలం' అని చెప్పడం ద్వారా మరో మారు వంచించడం తప్ప మరోటి కాదు. వంచనలతో పాలన చేయలేమని మోడీతో పాటు,రాష్ట్రాల సిఎంలు కూడా గుర్తించాలి. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, జీఎస్టీలతో నిలువుదోపిడి చేస్తున్న తీరుపై స్పష్టత లేకుండా ఎంతకాలం మోసం చేస్తారు. అచ్చేదిన్ వాగ్దానం చేసి మరచిపోతే ఎలా అన్నది మోడీ గుర్తు చేసుకోవాలి. పాలకులు తాముచేసిన వాగ్దానాలపై కసరత్తు చేయకుండా మరింతగా ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎలా అన్నది మననం చేసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. అమృత్ కాల్, ఆజాదీకా అమృత్ మహోత్సవం ఇలా నినాదాలతో ప్రజల కడుపులు నిండవని గుర్తించాలి. అవరోధా లను, అవకాశాలను పారదర్శకంగా చర్చించి, భవిష్యత్ మార్గాన్ని సూచించడం విజ్ఞత అవుతుంది. కానీ సమస్యలను ముందు పెట్టుకుని వాటిని లేనట్లుగా చూపడం మోసం అవుతుంది. దేశ ఆర్థిక పరిస్థితి గతంలో ఓమారు దిగజారిన వేళ అప్పట్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి నరసింహారావు నడుం బిగించి చక్కదిద్ది, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పడిపోతున్న రూపాయిని పట్టుకుని లేపారు. విదేశీమారక నిల్వలను నిలబెట్టారు. ఇప్పుడలాంటి చొరవ కానీ, దక్షత కానీ పాలకులుకు లేకుండా పోయింది. కనీసం ఎందరికో భారతరత్నలు ఇస్తున్న ప్రభుత్వం పివి దార్శనికతను గుర్తించి..ఆయనను గౌరవించక పోవడం దారుణం కాక మరోటి కాదు. కనీసం ఆయన చూపి దక్షతనయినా పునికిపుచ్చుకోవడం లేదు. అనుత్పాదక రంగాలకు నిధులను వేలం వెర్రిగా ఖర్చు చేస్తూ పోవడం, దిగుమతులు పెంచడం వంటి చర్యలు దేశీయంగా ఆర్థికరంగాన్ని దెబ్బతీస్తూ వస్తోంది. ఉచిత పథకాలకు మంగళం పాడాల్సింది పోయి వాటిని పెంచుతు న్నారు. ఈ విషయంలో రాష్ట్రాలు విచ్చలవిడిగా నిధులను దుర్వినియోగం



చేస్తున్నాయి. దీనిని అర్థం చేసుకోని నేతల కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. తాజాగా మరోమారు ఇలాంటి భయాలు వస్తున్న
వేళ కేంద్రం దిద్దుబాటు చర్యలు పూనుకోకుండా నినాదాలకే పరిమితం కావడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాక మరోటి కాదు. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం ఎక్కువ మొత్తాలను పొదుపు చేసి, ఆ నిధులను పెట్టుబడులుగా ఉపయోగించి, వస్తుసేవల ఉత్పత్తినీ, ఎగుమతులనూ వృద్ధి చేసినప్పుడు మాత్రమే స్థిరమైన ప్రగతిని సాధించగలం. దిగుమతులను తగ్గిస్తూ పోతూ, ఎగుమతలుపై దృష్టి పెట్టాలి. అనవసర వస్తువులను అదేపనిగా దిగుమతి చేసుకోవడం తగ్గించాలి. ఇబ్బడిముబ్బడిగా ప్రపంచ మార్కెట్ మనపై పెత్తనం చేయకుండా చూసుకోవాలి. భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. జీఎస్టీని 28 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవు తున్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉ ంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉ ద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పోరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చు కుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉ ంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 75ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిందా లేక బలహీన పడిందా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ధి గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉ న్న 500 రూపాయల విలువ ఇప్పుడు కొత్త రెండు వేల నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాళ్టి రెండు వేల నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది.



## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# శకునం

కథ రచన: సి. హెచ్.ప్రతాప్

ఒక ప్రైవేట్ స్కూలులో రాజేష్ ఏడవ తరగతి చదువుతున్నాడు.ఒకరోజు రాజేష్ స్కూల్ నుండి తిరిగి వస్తుండగా రోడ్డు పక్కన పడుకొని మూలుగుతున్న ఒక చిన్న పిల్లి కనిపించింది. ఆ పిల్లి తెలుపు, నలుపు రంగుల కాంబినేషన్ లో చూడడానికి ఎంతో అందంగా వుంది. అయితే దాని ముందు కాలి మీద దెబ్బ తగిలి రక్తం కారుతుంది. దాని వయస్సు రెండు నెలల కంటే ఎక్కువ ఉండదు. తల్లి నుండి విడిపోయి నట్లుంది. ఆకలి ఒకవైపు, దెబ్బ తాలూకు నొప్పి మరొకవైపు దానిపై దాడి చేసినట్లున్నాయి. తట్టుకోలేక అదేపనిగా మూలుగుతోంది.

రాజేష్ కు ఆ చిన్న పిల్లిని చేస్తే ఎంతో జాలేసింది. వెంటనే దానిని ఎత్తుకొని తన స్కూల్ బ్యాగ్ లో పెట్టి జాగ్రత్తగా ఇంటికి తీసుకువచ్చాడు.

రాజేష్ వారిది డాబా ఇల్లు. వెంట తెచ్చిన పిల్లిని ఇంటి మెయిన్ డోర్ పక్కన ఒక గోనె వేసి పడుకోబెట్టాడు. ముందు దాని ఆకలి తీర్చడం కోసం ఒక ప్లేటులో పాలు పెడితే అది ఎంతో ఆత్రంగా తాగింది. తర్వాత దెబ్బ తగిలిన చొట పౌడర్ వేసి గాజ్ గుడ్డతో సున్నితంగా కట్టు కట్టాడు. ఆకలి తీరింది ఆ పిల్లి రాజేష్ వైపు కృతజ్ఞతతో చూసింది. తర్వాత హాయిగా నిద్ర పోయింది.సాయంత్రం బంధువుల పెళ్ళి నుండి ఇంటికి వచ్చిన తల్లి పిల్లిని చూసి అసహ్యంగా నొసలు చిట్లించింది. ఛీ ఛీ దిక్కుమాలిన పిల్లి. చూస్తేనే అష్ట దరిద్రాలు తగులుకుంటాయి. ఇక ఎదురొస్తే ఆ రోజంతా అపజయాలే. వెంటనే దానిని బయటకు పంపించి వెయ్యి అని రాజేష్ పై అరిచింది.

అయినా రాజేష్ తన మొండి పట్టు విడవలేదు. ఎవరేం అనుకున్నా, ఆఖరుకు తనను కొట్టినా, తిట్టినా సరే ఆ పిల్లిని పెంచుకోవడం ఖాయం అని చెప్పాడు. దానికి బ్లాకీ అని పేరు పెట్టి అప్పటికప్పుడు అట్ట పెట్టెతో ఒక చిన్న ఇల్లు తయారు చేసి , లోపల గుడ్డలు పరిచి దానిని అందులో పడుకోబెట్టాడు.

వాళ్ళ నాన్నగారు ఇంటికి వచ్చినప్పుడు రాజేష్ తల్లి రాజేష్ నిర్వాకంపై ఫిర్యాదు చేసి ఆ అపశకునపు పిల్లిని వెంటనే పంపించెయ్యమని గొడవ చేసింది. వాళ్ల నాన్నగారికి ఒకడే కొడుకు కాబట్టి రాజేష్ అంటే వల్లమాలిన ప్రేమ. రాజేష్ నే వెనకేసుకు రావడంతో వాళ్ళమ్మ ఇక ఏమీ అనలేక పోయింది. అయితే ఆ పిల్లిని చూసినప్పుడల్లా అపశకునపు పిల్లి, ముదనష్టపు పిల్లి అని శాపనార్థాలు పెడుతునే వుంది. రాజేష్ అయితే ఇవన్నీ పట్టించుకోకుండా పిల్లిని మంచిగా పెంచుతూ దానితో ఖాళీ టైంలో ఆడుకోసాగాడు.




ఒక సెలవు రోజున రాజేష్ నాన్నగారు ఇంటిపట్టునే వున్నారు. అకస్మాతుగా గుండెల్లో నొప్పి అని గుండెను పట్టుకొని విలవిల్లాడి పోసాగారు. రాజేష్ తల్లికి ఆయన పరిస్థితి చూస్తే ముచ్చెమటలు పోశాయి. నొప్పి నొప్పి అని లుంగలు చుట్టుకుపోతున్నారు. వెంటనే ధైర్యం చేసి అంబులెన్స్ కు ఫోన్ చెసింది. పది నిమిషాలలో అంబులెన్స్ వచ్చింది. అందులోని పారామెడికల్ సిబ్బంది రాజేష్ తండ్రి పరిస్థితి చూసి పెదవి విరిచేసి బ్రతకడం కష్టం అని చెప్పేసారు. స్ట్రెచర్ మీద పేషెంట్ ను తీసుకు వెళ్తుంటే ఆ చిన్న పిల్లి అడ్డం పడి మ్యావ్ మ్యావ్ అని అరిచింది. చీ చీ దిక్కుమాలిన శకునం అని తల్లి శాపనార్థాలు పెట్టగా, పిల్లి శకునం మంచిది కాదు. పేషెంట్ బ్రతకడం కష్టమే అని సిబ్బంది అన్నారు.
పది నిమిషాలలో పేషెంట్ ను హార్ట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. డాక్టర్లు ఐ సి యు లో అడ్మిట్ చేసి ట్రీట్ మెంట్ ప్రారంభించారు. పేషెంట్ కండిషన్ చూస్తే బ్రతకడం కష్టం అని అందరికీ అనిపించింది. అయితే దేవుని లీల. నాలుగు రోజుల్లో పేషెంట్ కండిషన్ లో మార్పు వచ్చింది. పది రోజుల్లో పూర్తిగా కోలుకోవడం వలన డిస్చార్జి అయ్యాడు. అన్ని రోజులు రాజేష్ ఆసుపత్రిలోనే వుండాల్సి వచ్చింది.
అంబులెన్స్ లో ఇంటికి తీసుకు వచ్చినప్పుడు గుమ్మం లోనే ఎదురయ్యింది ఆ బుజ్జి పిల్లి. వారం రోజులు తిండి లేక దాని ముఖం అంతా పీక్కు పోయింది. నీరసంగా శరీరం వేలాడేసుకొని దీనంగా పడుకొని వుంది. అయితే అంబులెన్స్ నుండి దిగిన రాజేష్ ను చూడగానే ఒక ఉ దుటున లెచి పరిగెత్తుకు వెళ్ళి రాజేష్ కాళ్ళను నాకడంతో పాటు ఆనందంతో చుట్టూ తిరగసాగింది.
రాజేష్ తండ్రిని చూసి సంతోషంగా మ్యావ్ మ్యావ్ అని అరిచింది.
" చూడమ్మా, నాన్నను ఆసుపత్రికి తీసుకు వెళ్తుంటే బ్లాకీ ఎదురైనప్పుడు అంత అపశకునం అన్నారు. ఆ అంబులెన్స్ అంకుల అయితే దానిని చీదరించుకొని కాలితో తన్నాడు కూడా. ఇప్పుడు చూడు, అసలు బ్రతకరన్న నాన్న ఇప్పుడు ఎంత ఆరోగ్యంగా తిరిగి వచ్చారో ? ఇప్పటికైనా నమ్ముతావా ? నా బ్లాకీ అపశకునం పిల్లి కాదు, చాలా లక్కీ పిల్లి " గర్వంగా అన్నాడు రాజేష్.
కొడుకు మాటల్లో సత్యాన్ని గ్రహించిన రాజేష్ తల్లి అవునన్నట్లు నవ్వింది. ఆ రోజు నుండి ఆ పిల్లిని ఎంతో ప్రేమగా పెంచసాగింది.

సి హెచ్ ప్రతాప్
హైదరాబాద్ 91368 27505

# సన్మార్గ మార్గదర్శి కృష్ణ పరమాత్మ

## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా..

"వసుదేవ సుతం దేవం కంసచాణూర మర్దనమ్
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్"...
శ్రావణ కృష్ణ పక్ష అష్టమి "కృష్ణాష్టమి పర్వదినం. కృష్ణుని జన్మదినోత్సవ సందర్భ పర్వమగుటచే దీనిని "జన్మాష్టమి" అని, కృష్ణుడు బాల్యంలో గోకులమున పెరిగినం దున "గోకులాష్టమి"అని, "కృష్ణ జయంతి", "శ్రీ జయంతి"అని ఈ పర్వదినానికి పేర్లు ఉన్నాయి. ఈనాడు జరిపే పూజా పునస్కా రాలను కృష్ణాష్టమి వ్రతం, కృష్ణ జయంతీ వ్రతం, కృష్ణ జన్మాష్టమి వ్రతము అని పిలుస్తారు. భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతు డు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచు కోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒక మార్గాన్నే ఎంచుకున్నాడు. భారతం లోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహుళ పక్షంలో రోహిణి నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కంసుని కారాగారంలో, దేవకికి 8వ గర్భంగా మేనమామ గండాన జన్మించాడు. కృష్ణాష్టమి ఒక గొప్ప పవిత్ర దినంగా పరిగణించ బడుతుంది. ఉపవాస పూజా జాగరణల ముఖ్య దినాలలో ఒకటి. బాలింత రాళ్ళకు తినిపించే కాయం, నైవేద్యం పెట్టడం అనగానే తల్లులకు ప్రియమై, మాతృ హృదయాలలో మమతను పొంపొందించే పండుగ, కృష్ణుని బాల్యచేష్టలను జ్ఞప్తికి తెస్తుంది. పాపపుణ్యాల వాసనే లేని బ్రహ్మ స్వరూపపు బాలలలో ద్యోతకమయ్యే దివ్యత్వాన్ని తేట పరిచే పర్వం కృష్ణాష్టమి. ఈనాడు బాలకృష్ణుడు పూజలందుకుం టాడు. యోగీశ్వరుడు, లీలా మానుష విగ్రహుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా ప్రవక్తయైన కృష్ణుడు నిర్యాణం చెందిన దినమే కలియుగ ప్రారంభ దినంగా పేర్కొంటారు. వర్తమాన కలియుగం క్రీస్తుపూర్వం 3102 ఫిబ్రవరి 20 వ తేదీ 2 గంటల 27 నిమిషాల 30 సెకండ్ల కాల మున ప్రారంభమైనదని నిర్ధారించి, ప్రపంచ శాస్త్రజ్ఞుల కన్నా మేధావులమని నిరూపించారు భారత ఖగోళ శాస్త్రవేత్తలు. అంటే 5,123 ఏళ్ల క్రితం కలియుగం ప్రారంభమైనట్టు చెబుతారు. కలియుగం ప్రారంభమైన సమయం నుండి కృష్ణుని జన్మదినోత్సవం ప్రతి ఇంట జరుప బడుతున్నది. మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉ ద్ధరించ దానికి శ్రీకృష్ణుడిగా జన్మించిన ఉట్ల పండుగ అని కూడా పిలువబడే శ్రీకృష్ణ జన్మాష్టమిని గురించి తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు... "పైకొని చూడరె వుట్ల పండుగ నేడు
ఆకడ గొల్లెతకు ననందము నేడు
అదర శ్రావణ బహుళాష్టమి నేడితడు



నడిరేయి జనియించి నాడు చూడ గదరే" అని వర్ణించాడు. కృష్ణ చరిత్రకు 8వ సంఖ్య సన్నిహిత సంబంధముంది. ఆయన పుట్టింది 8వ తిథి. దశావతారాలలో 8వ అవతారం. ఆయన వసుదేవుని 8వ సంతానం. ఆయనకు 8మంది పట్టపు రాణి 8, చే గుణింపబడే పదహారు వేల గోపికల మనోహరుడు.
శ్రీకృష్ణ జయంతి వ్రతాచరణ ద్వారా గోదానం చేసిన, కురుక్షేత్రంలో సువర్ణ దానం చేసిన ఫలాలు దక్కగలవని, పుణ్యప్రద మని బ్రహ్మాండ పురాణం వివరిస్తున్నది. మహా భారత యుద్ధాన్ని ముందుండి నడిపిన మార్గదర్శి, దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేసింది కృష్ణ భగవానుడే. శ్రీమత్ మహా భాగవతం జీవిత విలువలను బోధిస్తూ, ఇప్పటికీ మార్గదర్శనం చేయడం ద్వారా శ్రీకృష్ణ మహోన్నత వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది. ద్వాపర యుగంలో ఉద్భవించిన కృష్ణ పరమాత్మ నేటికీ ఆదర్శంగా నిలుస్తుండడం, ఇష్టదైవంగా కొలువు తీరడం విశేషం. శ్రీకృష్ణుడు జన్మించిన ప్రదేశం ఉ త్తరప్రదేశ్ లోని మథుర. ఇక్కడి కేశవ్దేవ్ దేవాలయం హిందువులకు అత్యంత పవిత్రం. ఈ ఆలయాన్ని శ్రీకృష్ణుడి ముని మనుమడైన వజ్రనాభుడు ఐదువేల ఏళ్ళ కిందట నిర్మించాడని స్థలపురాణం. ద్వారక, గుజరాత్ గోమతీ నదీ తీరంలో ఉంది. సంస్కృతంలో ద్వారక అంటే 'స్వర్గానికి ద్వారం' అని అర్థం. కృష్ణుడు పరిపాలించిన ప్రాంతం ద్వారక. ఇక్కడ దాదాపు 2500 సంవత్సరాల కిందట నిర్మించిన ద్వారకాధీశుడి దేవాలయం ప్రధానమైనది. కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి క్షేత్రంలో కొలువైన చిన్ని కృష్ణుని ఆలయం హిందువులకు పరమ పవిత్రమైన ప్రాంతం. మఠాధిపతులు తప్ప ఇతరులెవరికీ మూలమూర్తిని తాకే అవకాశం లేదు. కేరళ రాష్ట్రం గురువాయూర్ లోని శ్రీకృష్ణ దేవాలయాన్ని 'భూలోక వైకుంఠం' గా పేర్కొంటారు. ఈ దేవాలయంలో స్వామి నాలుగు చేతులతో, పాంచజన్యం, సుదర్శన చక్రం, కౌమోదకి, తామర పువ్వును ధరించి దర్శనమివ్వడం విశేషం. ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా గంపల గూడెం మండలం నెమలి గ్రామం లోని వేణుగోపాల స్వామి ఆలయం ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో ఒకటి. అలాగే పూరీ, ఒడిషా - జగన్నాథ మందిరంబీ నాథద్వార, గుజరాత్ - శ్రీనాధ్ జీ మందిరంబీ
మన్నార్ గుడి - తమిళనాడు - రాజగోపాల మందిరం. ఇవేగాక హరేకృష్ణ మందిరాలు... మాయా పూర్, బెంగళూరు, ముంబై, తిరుపతి, నార్కెట్ పల్లి - నల్గొండ - తెలంగాణ - వారిజాల వేణుగోపాల స్వామి మొదలుగునవి ఉన్నాయి. 1వ శతాబ్దం పూర్వం నుండే తిరుమల ఆలయంలో శ్రీనివాసుని పక్కన శ్రీకృష్ణ రజతమూర్తి పూజలందు కుంటున్న క్రి.శ 1485లో తాళ్ళపాక అన్నమయ్య ఉట్టి ఉ త్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వాడుకలో ఉంది. యాదవులు అధికంగా గల ప్రాంతాలలో కృష్ణా సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించే సాంప్రదాయాచరణ కొనసాగుతున్నది. కృష్ణుడిని యాదవులు కులదైవంగా భావిస్తారు. కృష్ణ జన్మ సంబంధ పర్వమైనందున బాల్యక్రీడలైన ఉ ట్ల మీది వెన్న, పెరుగు, పాలు దొంగిలించడం అనుకరించే, జ్ఞప్తికి తెచ్చే ఉ త్సవాలు చేయడం సాంప్రదాయం. అందుకే వీధులలో ఉట్లు పెట్టి, ప్రజలచే కొట్టించే వేడుకలు నేటికీ కొనసాగు తున్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494





తెలుగు భాషాభిమానుల, పాఠకుల కోసం....

తెలుగు భాషపై అభిమానంతో, అనురక్తితో గత నెలరోజులుగా, బహుభాషావేత్త, భాషాశాస్త్రవేత్త, పండితుడు, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ బిరుదుచే గౌరవింపబడిన డా. నలిమెల భాస్కర్,. ప్రతి రోజు ముఖపుస్తకంలో రాస్తున్న విలువైన తెలుగు భాషా సొగసులను, విరుపులను, జాతీయాలను, వాడుక పదాల పుట్టుపూర్వోత్తరాలను కలగలిపి, ఇతర భాషలలో ఉన్న సమానార్థకాలను విశ్లేషిస్తున్నారు. ఆయన కలం నుండి జాలువారుతున్న అనేక అంశాలను, తెలుగు భాషపై అనురక్తిగల పాఠకుల కోసం ప్రతిరోజూ కొన్నిటిని అందిస్తున్నాం. -ఎడిటర్

## కాస్త...తోడా... కూసు ......

ఇప్పుడు కాస్త శ్రద్ధగా "కాస్త"వంటి మాటల గురించే కబుర్లు చెప్పుకుందాం:ఈ కాస్త పదం ఎలా వచ్చింది?ఇది కాస్త కాదు, కాసంత.ఈ కాసు అంత..కాసంతగా మారి తర్వాత కాస్త ఐ కూచుంది.అంటే సున్నా పోయి పిదప పద మధ్య అచ్చు లోపం జరిగింది. తెలుంగు...తెలుగు... తెల్గు(పద్యాల్లో విరళంగా ఈ'తెల్గు'వాడుతారు)అని ఐనట్లుగానే! ఇక కాసుకు అర్థాలు..తమలంలో వేసే కాసు లేక డబ్బులు ఏదైనా కావచ్చు. మొత్తమ్మీద కాస్త అంటే తక్కువగా అని.మరి..కూస్త ఏమిటి?అది..కూసు అంత.కూసు అంటే చిన్నపిల్ల.అభ్యాసం కూసువిద్య, తెలిస్తే కూసువిద్యలేకుంటేబ్రహ్మవిద్య, అమ్మకూచి..వీటిల్లోఈకూసువుంది. కూసు కన్నడ పదం. దీనికితక్కువఅనేఅర్థం.సంస్కృతంలోంచి వచ్చిన కించిత్తు, ఈషత్తు..ఇలాంటివే.కించిత్తు నుంచి తెలుగు "కొంచెం", హిందీ "కుఛ్
"వచ్చాయేమో!తెలుగులోఈఅర్థంలోనేఇంచుకంత, ఇసుమంత, పిసరంత, అణువంత, ఆవంత(ఆవగింజ), రవ్వంత, కాస్తాకూస్తాలున్నాయి.తెలంగాణ లో ముత్తెమంత, పగుడమంత, జెర్రంత(ఉర్దూ..జరా), కొంత, కొద్దిగంత, కొంచెమంత, రొంత(రవ్వంత), గోంత(కొంత ఇలా మారిందాలేకగోరంతలోర'పోయిమిగిలిందా?), తోడెమంత (హిందీ..థోడా..తోడెంబుతోడనెపొద్దుపుచ్చుకొనియెద. చిన్నయసూరి), చీమంత, గింతాంత, పిత్తెమంత, బుత్తాంత, పితుకంత..ఇలా వున్నాయి మాటలు.

# చావైనా రేవైనా.. కాంగ్రెస్‌తోనే

## ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,అగస్టు18 : కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పనున్నారన్న వార్తలపై ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. రాజీనామా వార్తల్ని నిన్ననే ఖండించానన్న ఆయన.. చావైనా రేవైనా కాంగ్రెస్‌తోనే ఉంటానని తేల్చి చెప్పారు. ఆ పార్టీతోనే తనకు భవిష్యత్తు ఉందని, ఏ సమస్య ఉన్నా పీఏసీ మీటింగ్ లో చర్చిస్తానని అన్నారు. ఏఐసీసీ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనేక కార్యక్రమాలు చేసినట్లు మహేశ్వర్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని నిర్మల్ కు తీసుకు వచ్చినప్పుడు తానొక్కడినే



పనిచేశానని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ కార్యక్రమాలెన్నింటినో విజయవంతంగా చేశానని చెప్పారు. ఆగస్టు 15న నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించి రిపోర్టు పంపడంలో ఆలస్యమైందని దాన్ని పంపమని స్టాఫ్ తో చెప్పానని క్లారిటీ ఇచ్చారు. నాలుగ్గోడల మధ్య మాట్లాడుకోవాల్సిన అంశాలు బయటకు వచ్చినప్పుడు తప్పుడు ప్రచారం జరుగుతుందని మహేశ్వర రెడ్డి వాపోయారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి 175 మంది లీడర్ల లిస్టు తయారైందని ప్రకటించారు.

## అధినాయకత్వానికి విశ్వాసపాత్రమైన బిజేపి కేంద్ర పార్లమెంటరీ బోర్డ్

### వయసు మళ్లిన వారికి మళ్ళీ స్థానం

రాజకీయ అవసరమే కానీ నియమాలు లేవు జాతీయ రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. జాతీయ పార్టీలతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడా రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, తమ అడుగులు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే 8 సంవత్సరాల తరువాత బిజేపి తన అత్యున్నత కార్యనిర్వాహక వ్యవస్థను కూడా పునర్వ్యవస్థీకరించింది. క్రమశిక్షణకు, నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే బిజేపి, గతంలో తాను విధించుకొన్న నియమాలకు తిలోదకాలిచ్చి, సంతృప్తికరణ మార్గం పట్టింది. అలాగే ప్రధాని మోడీ, హోమ్ మంత్రి అమిత్ షాకు ధీటైన, పోటీదారులు అనుక్నే వారికి ప్రక్కకు పెట్టింది.

రాబోయే ఎన్నికల్లో తాము దృష్టిపెట్టిన రాష్ట్రాలకు ప్రాముఖ్యతనిస్తు, ఈ బోర్డును, కమిటీని తీర్చిదిద్దారు. ఇందులో తెలంగాణకు చెందిన డా. కె లక్ష్మణ్ అదృష్టం కలివచ్చింది. ఓబీసీ మోర్చా అధ్యక్షుడుగా ఉన్న లక్ష్మణ్ ను మొన్ననే రాజ్యసభ సభ్యున్ని చేశారు. మళ్ళీ ఇప్పుడు కేంద్ర పార్లమెంటరీ బోర్డ్ లోకి తీసుకోవడం అంటే, తెలంగాణాను బిజేపి ఇచ్చే ప్రాధ్యాన్యత తెలిసిపోతుంది. రెడ్డి వర్గానికి మంత్రి పదవి ఇచ్చినా, ఓబీసీలను మరిచిపోలేదనే సంకేతాలు ఇవ్వడానికే ఈ నియామకం జరిగిందని అనుకొంటున్నారు.

బిజేపిలో జాతీయ పార్లమెంటరీ బోర్డ్, జాతీయ ఎన్నికల కమిటీ అనే సంస్థలు చాలా ప్రముఖమైనవి. వీటిని కమ్యూనిస్ట్ పార్ర్టీలోని పొలిట్ బ్యూరోతో, కాంగ్రెస్ లోని సిడబ్లూసి లతో పోల్చవచ్చు. అలాంటి సంస్థలు గత కొంత కాలంగా పూర్తి సభ్యులు లేకుండానే నడిచాయి. పార్లమెంటరీ కమిటీలో 11 మంది, ఎన్నికల కమిటీలో 15 మంది సభ్యులుంటారు. పార్టీ పూర్వ అధ్యక్షులతో పాటు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ఇందులో సభ్యులుగా ఉండడం ఆనవాయితీ. ఆరెసెస్ తో పాటు బిజేపిలో పూర్తికాలం కింది స్థాయినుండి పనిచేస్తు, ఎదిగి వచ్చిన వారికి ఇందులో అవకాశం ఇస్తారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అధిత్యనాథ్ యోగి, నితిన్ గడ్కారీ రాబోయే రోజుల్లో ప్రధాని పద్వైకిపోటీ పడవచనే సూచనలతో వారిని వీటికి దూరం పెట్టారు.

నరేద్రమోడీ ప్రధాని అయ్యాక పార్టీలో 75 సంవత్సరాలు నిండిన వారిని క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంచడం ప్రారంభించారు. ముఖ్యంగా అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి ఉద్దండులను దూరంపెట్టారు. కానీ ఇన్నాళ్లకు మళ్ళీ 76 సంవత్సరాలు దాటిన ఇద్దరినీ ఎన్నికల కమిటీలో చేర్చుకోవడ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అలాగే పార్టీలకతీతంగా మంచివాడనే పేరున్న మహారాష్ట్ర నాయకుడు, పార్టీ పూర్వ అధ్యక్షులు నితిన్ గడ్కరిని, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ చౌహాన్ లను ఈ కమిటీ ల నుండి తొలగించారు. మధ్యప్రదేశ్ లో చౌహాన్ ను కట్టడి చేయడానికి సత్యనారాయణ జటియాను పార్లమెంటరీ బోర్డ్ లోకి, గడ్కరికి పోటీగా, మహారాష్ట్ర నుండి దేవేందర్ ఫద్నవిస్ ను ఎన్నికల కమిటీలోకి తీసుకొన్నారు.

అలాగే కర్నాటకలో బిజేపి ప్రభుత్వం ఉన్నా, అక్కడి పార్టీలో పరిస్థితులు ఏమంత బాగాలేవని గ్రహించిన బిజేపి అధినాయకత్వం, ముఖ్యమంత్రిగా పనికి రాదని ప్రక్కకు పెట్టిన మాజీ ముఖ్యమంత్రి బి ఎస్ యెద్యూరప్పను పార్లమెంటరై బోర్డులోకి తీసుకొన్నారు. బిఎస్ యెద్యూరప్పను ప్రక్కన పెట్టి కర్నాటకలో రాజాకీయం చేయలేమని గ్రహించిన మోడి-అమిత్ షా లు మళ్ళీ ఆయన్ను తెచ్చుకొన్నాయి. మధ్యప్రదేశ్ నుండి వచ్చిన సత్యనారాయణ జటియా, యెద్యూరప్ప 76 సంవత్సరాలు దాటినవారే. పార్టీ నియమావళి ప్రకారం, అదే మోడ్ చెప్పినట్లు వీరు మార్గదర్శన మండలిలో ఉండాలి. కానీ గత 8 ఏళ్లలో ఒక్కసారి కూడా ఈ మండలి సమావేశం జరగలేదు.

ఇక్కడ మరో విషయం గ్రహించాలి పార్తైలోని ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఎవ్వరుకూడా వీటిల్లో చోటుదక్కించుకోలేదు. కానీ జాతీయ నాయకులుగా ఎదగాని ప్రాంతీయ నాయకులను, మోడీ-అమిత్ షాలకు సన్నిహూతులైన వారిని మాత్రం



ఇందులోకి తీసుకొన్నారు. పంజాబ్ నుండి మైనారిటీ కమీషన్ ఛైర్మన్ ఎక్బాల్ సింగ్ లాల్ పురా, హర్యానా నుండి సుధా యాదవ్, లకు చోటు దక్కడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈమె భర్త డిప్యూటీ కమాండాంత్ సుఖ్బీందర్ సింగ్ కార్గిల్ యుద్ధంలో అసువులు భాశాడు. ఆ సమయంలో నరేంద్ర మోడీ హర్యానా రాష్ట్ర ఇంచార్జ్ గా ఉన్నారు. ఆ తరువాత వచ్చిన ఎన్నికల్లో, కార్గిల్ అమరుని కుటుంబానికి సీటు ఇవ్వడం వల్ల సుధయాదవ్ ఎంపీగా గెలిచారు. అప్పాటి నుండి ఆమె మోడీకి సన్నిహితంగా ఉంటున్నారని తెలుస్తుంది. తమిళనాడు నుండి రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు వనితా శ్రీనివాసన్ అత్యున్నత కమిటీలో స్థానం కలిపించారు. మొన్నటికి మొన్న, రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు తమిళసై సౌందర్ రాజన్ ను తెలంగాణ గవర్నర్ చేశారు. తమిళనాట బిజేపి కి ఎన్నికల ఆశల కంటే, ద్రవైద పార్టీలను ఎదుర్కొని, ముందుముందు తమ పాగా వేయాలనే ఆలోచనలతోనే ఈ నియామకాలు చేస్తున్నట్లు అనుకొంటున్నారు.

మొదటిసారిగా సిక్కుల నుండి ఎక్బాల్ సింగ్ కు స్థానం దక్కింది. అలాగే అస్సాంలో గత ఎన్నికల్లో గెలిచినా, మొదటి బిజేపి ముఖ్యమంత్రిని తప్పించి, కాంగ్రెస్ నుండి వచ్చిన హేమంత్ విశ్వాస్ ను ముఖ్యమంత్రి చేయడంపట్ల అసంతృప్తిగా ఉన్న సర్బానంద్ సోనువల ను తృప్తీ పరచడమే కాకుండా, హేమంత్ విశ్వాస్ కు చెక్ పెట్టడానికి కూడా ఉపయోగపడే ఎత్తువేశారు. అలాగే, బీహార్ కు చెందిన షాహ్ నవాజ్ హుస్సైన్, జౌల్ ఒరమ్ లను కూడా పక్కన పెట్టారు. భారతంలో కృష్ణుడు రాబోయే కురుక్షేత్ర సంగ్రామంలో పాండవుయల్కు ఇబ్బందులు పేతగలవారిని, ఒక్కొక్కరినీ ఎలా ప్రక్కన పెట్టాదో, అలాగే రాబోయే కాలంలో మోడీ-షా లకు వ్యతిరేకంగా పనిచేస్తారనో, పోటీకి వస్తారనో అనిపించిన వారందరినీ, ఏదో ఓ పేర తప్పిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఇందులో ఒక్క రాజనాథ్ సింగ్ తప్ప జాతీయ రాజకీయాలనుప్రభావితం చేయదగ్గ వారెవరూ లేరు.

## ఫోటో చిత్రీకరణలో దిట్ట వడ్లూరి

### ఆగస్టు 19... ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

సుప్రభాత వేళ నుండి సూర్యాస్తమయం వరకూ తాను చూసిన ప్రకృతి అందాలను కెమెరాతో బంధించి ట్రిక్కులు చేయడం, లెన్సుతో జిమ్మి క్కులు చేయడం ఆయన





అభిరుచి. ప్రకృతి ఆయన కళా సాధనం. కెమెరా ఆయన ఆరోప్రాణం. నిరంతరం తాను కళా తపస్సులో నిమగ్నమై కెమెరాతో అద్భుతాలు సృష్టిస్తూ, కెమెరాకే ట్రిక్కులను నేర్పుతున్న కళారాధకుడు సుప్రసిద్ధ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి నివాసి వడ్లూరి రవీందర్. చిత్ర, విచిత్రమైన ఫోటోలు తీస్తూ, ఫోటోగ్రఫీలో అత్యున్నత శిఖరాలను చేరుకోవడమే ఆయన జీవితాశయం. బాల్యం నుండి ఎన్నో సృజనాత్మకత ఉట్టిపడే సుందర దృశ్యాలను బుల్లి కెమెరాలో బంధించారాయన. స్వయం కృషితో సాధన చేస్తూ, ట్రిక్ ఫోటోగ్రఫీ ద్వారా అపురూప చిత్రాలను చిత్రీకరించి, ప్రావీణ్యం సంపాదించి, వివిధ ప్రదర్శన లలో ప్రదర్శించి, బహుమతు లందుకుని ప్రశంసా పాత్రులైనారు.

చింతగింజపై వేసిన వెంకటేశ్వరుడు, బియ్యపు గింజపై రాసిన ఇంగ్లీషు అక్షరాలు, బొమ్మల చిత్రాలు, పనికి రాని వస్తువులతో తయారు చేసిన బొమ్మలు రవీందర్ ప్రజ్ఞకు, ప్రావీణ్యానికి మచ్చుతునకలు. డిగ్రీ పూర్తిచేసి, ఉద్యోగం దొరకక పోయినా నిరుత్సాహ పడక, ధర్మపురి క్షేత్రం లోనే 1987లో ఒక ఫోటో స్టుడియోను నెల కొల్పి తన ప్రతిభకు మెరుగులు దిద్దుతూ తనకంటూగల ఒక ప్రత్యేక కెమెరా టెక్నిక్ ద్వారా నాలుగు దశాబ్దాల క్రితం నుండి ముందు బ్లాక్ అండ్ వైట్, తర్వాత కలర్ ఫోటోలు తీస్తూ, ఫోటోగ్రఫీ ద్వారా ఒకే వ్యక్తి పొట్టిగా మరియు పొడగరిగా, మరు గుజ్జుగా అద్భుతాలను ఆవిష్కరించారాయన. అంతేగాక ఒక వ్యక్తి అవిటి వాడుగా, మరో ఫోటోలో రెండు కాళ్ళున్న వాడిగా ఫోటోలు తీసి పాజిటివ్ చేయడం ఆయనకే సొంతం. ప్రకృతి అందాలను కెమెరాలో బంధించి, భూత, వర్తమాన, భవిష్యత్తు చూపేది, భాష లేనిది, భావమున్నది, లిపిలే నిది ఫోటో అంటారాయన. 1999లో స్వాతంత్ర్య దిన వేడుకలలో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి, 2003లో జిల్లా సమాచార శాఖ పక్షాన తృతీయ బహుమతి 2004 లో శాతవాహన ఉత్సవాలలో నాటి ఎంపీ సుగుణ కుమారి ద్వారా ఉత్తమ ప్రదర్శనకు నగదు ప్రశంసాపత్రం, 2011లో సమాచార శాఖ ఆధ్వర్యంలో ద్వితీయ బహుమతి 2012 లో రాష్ట్ర సమాచార శాఖ పక్షాన హైదరాబాదులో నాటి మంత్రి డీకే అరుణ





చేతుల మీదుగా తృతీయ బహుమతి, 2013 లో జిల్లా స్థాయిలో సమాచార శాఖ ద్వారా ద్వితీయ బహుమతి, 2015 లో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జిల్లా పోలీసు శాఖ పక్షాన నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఎస్పీ జోయల్ డేవిస్ ద్వారా ఉత్తమ బహుమతిని అందుకున్నారు.

ఆగస్టు 19 వ తేదీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినం సందర్భంగా గా వడ్లూరి రవీందర్ కలిసినప్పుడు వెలుగు నీడల కలయిక అయినా జీవితంలో బతుకు దాడిలో చీకటి వెలుతురు సమంగా స్వాగతించి కెమెరాలో బంధించి ఫోటోగ్రఫీ ఒక శాస్త్రీయమైన అన్నారు. తాను చేసిన కృషికి రాష్ట్ర జిల్లా స్థాయిలో పలు బహుమతులను అందుకొనాలని ప్రభుత్వంచే గుర్తింపు పొందిన కళాకారులలో ఒకరిగా గుర్తింపు కార్డు లభించడం ఆనందదాయకం అన్నారు.

## హానగరంలో మళ్లీ రోడ్డెక్కిన డబుల్ డెక్కర్ బస్

ముంబై మహానగరంలో డబుల్ డెక్కర్ బస్ మళ్లీ రోడ్డెక్కింది. స్విచ్ మొబిలిటీ దేశీయంగా తొలి ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ ఏసీ బస్సును ముంబైలో తొలి సారిగా ఆవిష్కరించింది.

దక్షిణ ముంబైలోని మంత్రాలయ సమీపంలో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సును కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడన్వీస్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. దేశంలోనే మొట్టమొదటి ఎయిర్ కండిషన్డ్ డబుల్ డెక్కర్ బస్సుతో సహా రెండు కొత్త ఎలక్ట్రిక్ బస్సులు బృహన్ ముంబై ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో సేవలందించనున్నాయి. %జుఇఎ% 22 బస్సు నగర రవాణాకు అనువుగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఈ డబుల్ డెక్కర్ ఏసీ బస్సులు యూకే రోడ్లపై పరుగులు పెడుతున్నాయి. త్వరలోనే భారత్‌లోని ప్రధానగరాల్లో అందుబాటులోకి రానున్నాయి. యాప్ ఆధారిత ప్రీమియం బస్ సర్వీస్ కోసం సింగిల్ డెక్కర్ ఎలక్ట్రిక్ బస్సు, డబుల్ డెక్కర్ ఎయిర్ కండిషన్డ్ బస్సును దక్షిణ ముంబైలోని %చీజ్రూా%లో జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. నలుపు, ఎరుపు డబుల్ డెక్కర్ బస్సు, బ్లూ కలర్ సింగిల్ డెక్కర్ బస్సు ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. హిందుజా గ్రూప్‌నకు చెందిన అశోక్ లేల్యాండ్ ఎలక్ట్రిక్ విభాగానికి చెందిన స్విచ్ మొబిలిటీ బస్సులను



తయారుచేస్తోంది. కాగా.. ఇప్పటికే బృహన్ ముంబయి ఎలక్ట్రిసిటీ సప్లయ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ (బెస్ట్) 200 బస్సులను ఆర్డర్ చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా.. హైదరాబాద్‌లో కూడా డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చేందుకు అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. గతేడాది ఈ విషయంపై కేటీఆర్ సైతం ట్విట్టర్ వేదికగా స్పందించారు. హైదరాబాద్లో డబుల్ డెక్కర్ బస్సులు తీసుకొచ్చే అవకాశం ఏదైనా ఉందా ? అంటూ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అడిగారు. ఆబిడ్స్ లోని సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్లో చదువుకొనే సమయంలో డబుల్ డెక్కర్ బస్సులు కనిపించేవని.. ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

## జర్నలిస్టులకు ఈహెచ్ఎస్ వర్తిస్తుంది

**స్పష్టం చేసిన మంత్రి హరీష్ రావు**

హైదరాబాద్ : అక్రిడేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులందరూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం(ఈహెచ్ఎస్) పరిధిలోకే వస్తారని, అయితే ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.

ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయుడబ్ల్యుజె) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే విరాహత్ అలీల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధుల బృందం గురువారం సాయంత్రం అరణ్య భవన్‌లో మంత్రి హరీశ్‌రావుతో సమావేశమై హెల్త్ కార్డుల సమస్యపై వినతి పత్రాన్ని అందించింది. కార్పోరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు తిరస్కరణకు గురవుతుండడంతో జర్నలిస్టులు పడుతున్న కష్టాలను ప్రతినిధుల బృందం మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్ రావు త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈహెచ్ఎస్ అమలుకు బడ్జెట్‌లో కేటాయించిన నిధులను విడుదల చేస్తున్నట్లు హరీశ్‌రావు చెప్పారు. ఈ పథకం అమలును పర్యవేక్షించడానికి గాను ప్రత్యేకంగా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యుజే ప్రతినిధుల బృందం మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపింది. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, టీయుడబ్ల్యుజె ఉప ప్రధాన కార్యదర్శి విష్ణుదాస్ శ్రీకాంత్, కార్యదర్శి ఫైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రాజేష్, హెచ్‌యూజే కార్యదర్శి శిగా శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, టీయుడబ్ల్యుజె రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అత్యాచార దోషులను ఎలా విడుదల చేస్తారు

**సుప్రీం జోక్యం చేసుకోవాలి**
**టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్,అగస్టు18: బిల్కిస్ బానో అత్యాచార కేసు దోషుల విడుదల చేసిన వ్యవహారంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. దోషులను విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రేపిస్టులకు స్వాగతం చెప్పడం సమాజానికి చెంపపెట్టు అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ట్విట్టర్‌లో వరుస ట్వీట్లు చేశారు. ఇలాంటి పరంపర సాగడం మొదలుకాక ముందే ఈ ప్రమాదపు సంప్రదాయాన్ని ఆపాల్సిన అవసరం ఉ



ందని తెలిపారు. రేపిస్టులు, హత్య చేసిన వారు జైలు నుంచి విడుదలైన తర్వాత ఒక సిద్ధాంతాన్ని పాటించే వారు.. వారికి స్వాగతం చెప్పడం సమాజానికి చెంపపెట్టు అని అన్నారు. రెమిషన్ విధానం కింద 2002, ఆగస్టు 15 నాటి బిల్కిస్ బానో అత్యాచార కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మంది దోషులను విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. జైలు నుంచి బయటకు వచ్చిన ఖైదీలకు ఒక సంస్థకు చెందిన వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు మిఠాయిలు తినిపిస్తూ పూలదండలతో స్వాగతం చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అత్యాచారం, హత్య వంటి తీవ్రమైన నేరాలు చేసిన వారిని పవిత్రమైన స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా విడుదల చేయడం ఆ రోజుకు ఉండే పవిత్రతకు కళంకం అని పేర్కొన్నారు. రేపిస్టులు, జీవిత ఖైదు అనుభవిస్తున్న వారిని క్షమించరాదని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ దోషులను విడుదల చేయడం సరికాదన్నారు. నెలల గర్భిణీని రేప్ చేయడం, ఆమె మూడేళ్ల చిన్నారిని హత్య చేసిన రేపిస్టులను విడుదల చేసి గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వం సున్నితత్వం లేని తనాన్ని ప్రదర్శించిందని విమర్శించారు. ఇది చట్ట విరుద్ధమే కాకుండా మానవత్వానికి కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఒక మహిళగా బిల్కిస్ బానో అనుభవించిన బాధను తాను అర్థం చేసుకోగలనని చెప్పారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా జగిత్యాలలో వజ్రోత్సవ ఫ్రీడమ్ కప్ క్రీడల ముగింపు కార్యక్రమాలు.

**విజేతలకు బహుమతులు అందజేసిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ , కలెక్టర్ జి.రవి ,ఎస్పీ సింధుశర్మ ...**

జగిత్యాల ఆగష్టు 18 (ప్రజా మంటలు) : ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 75వ భారత వజ్రోత్సవ సంబరాలలో భాగంగా జగిత్యాల వివేకానంద స్టేడియంలో జిల్లా స్థాయి ఫ్రీడమ్ కప్ క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగిత్యాల జెడ్పీ చైర్



పర్సన్ దావ వసంత సురేష్ ,కలెక్టర్ జి.రవి ,ఎస్పీ సింధు శర్మ ,మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి, గొల్లపెల్లి జెడ్పీటీసీ గొస్కుల జలంధర్,ఎంపీపీ నక్క శంకర్,రూరల్ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ 75ఏళ్ల స్వాతంత్ర్యం మనం అనుభవిస్తున్నాం అంటే దాని కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను ఫణంగా అర్పించారని గుర్తుచేశారు. అటువంటి మహనీయులను స్మరించేలా మన ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన వజ్రోత్సవ సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా అంబరాన్నంటుతున్నాయి అన్నారు. ప్రజలందరూ జాతి,మత, కుల వర్ణ,వర్గ విభేదాలు లేకుండా ఈ వజ్రోత్సవ సంబరాలలో పాల్గొంటున్నారని తెలిపారు.

## కాబూల్ మసీదు పేలుడులో 20మంది దుర్మరణం

కాబూల్,అగస్టు18: అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబుల్‌లో దారుణం చోటుచేసుకుంది. నగరంలోని ఖైర్ ఖానా ప్రాంతంలో ఉన్న ఓ మసీదులో ప్రార్థనలు జరుగుతుండగా భారీ పేలుడు సంభవించింది. దీంతో మసీదు ఇమామ్ సహా 20 మంది మరణించారు. కనీసం 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. బుధవారం సాయంత్రం మసీదులో ప్రార్థనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అక్కడ ఒక్కసారిగా భారీ పేలుడు శబ్దం వినిపించిందని, పేలుడు ధాటికి సమీపంలో ఉన్న భవనాల కిటికీలు ధ్వంసమైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## పాపన్న చరిత్రను తుంగలో తొక్కారు

**తెలంగాణ ఏర్పడ్డ తరవాతనే గుర్తింపు**
**రవీంద్రభారతిలో ఘనంగా సర్వాయి జయంతి వేడుకలు**
**హాజరైన మంత్రులు తలసాని, గంగుల కమలాకర్**

హైదరాబాద్,అగస్టు18: వెనుకబడిన వర్గాలను ఏకం చేసి, రాజ్యాలను పాలించిన గొప్ప నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. రవీంద్ర భారతిలో పాపన్న జయంతి వేడుకల్లో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాపన్నను చరిత్రలో లేకుండా చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రభుత్వం పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. లండన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు చరిత్రను పొందుపరిచారన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు ఆత్మగౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. చరిత్రలో నిలిచిన అనేక మంది మహనీయులను తెలంగాణ ప్రభుత్వం తగు రీతిలో గౌరవించేలా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ప్రధాన కారకుడు శ్రీనివాస్ గౌడ్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ వచ్చే వరకు సర్దార్ పాపన్న గురించి చాలా మందికి తెలియదన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం సర్వాయి పాపన్న ఎంతో పోరాడారని చెప్పారు. గౌడ కులంలో



జన్మించి కులానికి న్యాయం చేస్తున్న వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ అంటూ ప్రశంసించారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని తలసాని అన్నారు. గంగుల కమలాకర్ బీసీ సంఘాల కోసం పోరాడుతున్నారని చెప్పారు. గౌడన్నలు యూనిటీగా ఉంటే శ్రీనివాస్ గౌడ్ తోడుంటారని.. తాను, గంగుల కూడా అండగా నిలబడతామని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ఇన్ని కుల వృత్తులను గుర్తించలేదు..కానీ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత వెనుకబడిన కులాలు ఆత్మ గౌరవంగా బతుకుతున్నాయని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. సీఎం కేసీఆర్ సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సాహసమే ఊపిరిగా బతికిన మహానాభావుడు మన గడ్డ మీద పుట్టడం అదృష్టమని చెప్పారు. సర్వాయి పాపన్న ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని.. తెలంగాణ ఆస్తి అని గంగుల అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున 5వేల కోట్లతో ఆత్మ గౌరవ భవనాలు నిర్మించుకొంటు న్నామని చెప్పారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం, ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, బీసీ కమిషన్ సభ్యులు కిశోర్ గౌడ్, ఉపేంద్ర, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 372వ జయంతి వేడుకలు

**కొడిమ్యాల ఆగస్టు 18 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో సర్వాయి పాపన్న372వ జయంతిని పురస్కరించుకొని సర్వాయి పాపన్న మోకు దెబ్బ జగిత్యాల



జిల్లా అధ్యక్షులు మర్రిపల్లి రాజేందర్ గౌడ్, మరియు, గౌడ సంఘం జిల్లా నాయకులు, తెరాస కొడిమ్యాల మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... ఆసియా ఖండంలోనే పాపన్న గొప్ప వీరుడని కొనియాడారు. మంచి రాజుగా గుర్తింపు పొందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను లండన్‌లోని కేంబ్రిడ్జి వర్సిటీ గుర్తించదన్నారు ఈ నెల 18 న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారికంగా పాపన్న జయంతి వేడుకలను నిర్వహిస్తుందని చెప్పారు. పాపన్న స్ఫూర్తితో మన అందరం ముందుకు సాగాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ విక్కుర్తి నాగరాజు గౌడ్, తెదేపా మండల అధ్యక్షులు గుర్రం నర్సయ్య గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు చీకట్ల మహేష్ గౌడ్, మండల నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్ , చిలువేరు శ్రీనివాస్ గౌడ్ , శంకర్ గౌడ్, రాజు గౌడ్, మరియు గ్రామ ప్రముఖులు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, రైతుబంధు సమితి అధ్యక్షులు అంకం రాజేశం, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కోలాపురం రమేష్, నాయకులు బైరి వెంకటి, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.




జగిత్యాల జ్యోతి ప్లే స్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆకట్టుకున్న చిన్నారులు వేసిన గోపిక, కృష్ణుని వేషధారణలు, వెన్న ముద్దలు తినిపించడం, ఉట్టి కొట్టే సన్నివేశాలు. ఉట్టి కొట్టిన చిన్నారులను ప్రశంసించి బహుమతి అందచేసిన డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు

## సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఎదగాలి

**రఘునాథపల్లి ఆగస్టు 18 (ప్రజామంటలు):** సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం సమిష్టిగా ఉద్యమించాలని మాజీ ఉప ముఖ్యమంత్రులు




కడియం శ్రీహరి, డా. తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలో కిలాసాపురం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 372 జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కోట లో బహిరంగ సభ నిర్వహించారు గౌడ జాతిలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందడం ఈ గ్రామ అదృష్టం అన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఈసారి ప్రభుత్వం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, జెడ్పీటీసీ సభ్యులు అజయ్ మణికంఠ, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు వంగ రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్, టిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.



ఎల్కతుర్తి సర్వాయి పాపన్న గౌడ్ జయంతి లో పాల్గొన్న సింగిల్విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశల సమ్మయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు గొడిశల సుమన్ గౌడ్, వినయ్ గౌడ్, కుమార్ గౌడ్, అర్జున్ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్ కందాల నగేష్ గౌడ్, గొడిశాల కుమార్ గౌడ్, జనగాం లక్ష్మీనారాయణ గౌడ్, జనగాని రాజు గౌడ్, బుర్ర వీర స్వామి గౌడ్

# బిజెపిలోకి బొమ్మ...?

- మునుగోడులో జరగబోయే భారీ బహిరంగ సభలో చేరిక..!
- అమిత్ షా ఆధ్వర్యంలో కాషాయం కండువా కప్పుకోనున్న బొమ్మ!
- కాంగ్రెస్ పార్టీలో ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన బొమ్మ కుటుంబం

**హుస్నాబాద్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతూ కష్టకాలంలో కూడా పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ తన వర్గాన్ని కాపాడుకుంటూ వచ్చిన బొమ్మ శ్రీరాం చక్రవర్తి ఒక్కసారిగా అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి చేరికతో కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యాడని చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన గొప్ప నాయకుడిని కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకుంటుందని భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆగస్టు 21న మునుగోడు లో జరగబోయే బిజెపి పార్టీ భారీ బహిరంగ సభలో అమిత్ షా ఆధ్వర్యంలో బిజెపిలో చేరుతున్నాడని సంకేతాలు బొమ్మ వర్గీయుల నుండి అందుతున్నాయి. గత కొన్ని రోజులుగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తో మంతనాలు జరుపుతున్న బొమ్మ శ్రీరాం చక్రవర్తి ఈనెల 21వ తేదీన మునుగోడులో బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నాడని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

**కష్టకాలంలో పార్టీకి తోడుగా బొమ్మ....**

కాంగ్రెస్ పార్టీ నుండి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి వెళ్లిన తరువాత కాంగ్రెస్ పార్టీకి హుస్నాబాద్ లో చోటు లేకుండా పోయిన తరుణంలో పార్టీ ఒక్కసారిగా కనుమరుగయ్యే స్థాయిలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియోజకవర్గ పగ్గాలు చేత భూనీ కష్టకాలంలో ఉన్న పార్టీని గట్టెక్కించారు. ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని పార్టీని నిలబెట్టారు. హుస్నాబాద్ నియోజకవర్గస్థాయిలో గతంలో లేనివిధంగా సుమారు 35వేల సభ్యత్వాలు నమోదు చేయించిన ఘనత బొమ్మకే దక్కింది. నియోజకవర్గ స్థాయిలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తన స్థానాన్ని కాపాడుకుంటూనే కార్యకర్తలకు అండగా నిలిచారు.

**ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన బొమ్మ కుటుంబం**

బొమ్మ వెంకన్న తన జీవితకాలం మొత్తం కాంగ్రెస్ పార్టీకే అంకితం చేశారు .తండ్రి అడుగుజాడల్లోనే తను కూడా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ సేవలు అందించారు. దాదాపు 5 దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలోనే బొమ్మ కుటుంబం కొనసాగిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఐదు దశాబ్దాల చరిత్రకి బొమ్మ శ్రీరామ్ స్వస్తి పలికి బిజెపి కండువా కప్పుకుంటున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

**పొన్నం పాదయాత్రకి ఎలాంటి ఆహ్వానం అందలేదు...**



కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఇటీవల చేపట్టిన పాదయాత్ర గూర్చి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఎలాంటి ఆహ్వానం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తనకు కరోనా రావడం వల్లనే పాద యాత్రకి దూరంగా ఉన్నానని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరంగా ఉందని బొమ్మ అన్నారు. నేటితో ఎలుకతుర్తి మండలంలో ముగుస్తున్న పొన్నం పాదయాత్రకి సంబంధించి ఎలాంటి సమాచారం లేదన్నారు. చివరగా బొమ్మ శ్రీరాం చక్రవర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కల్పించడం లేదని చెప్పుకొచ్చారు. ఏదేమైనా బొమ్మ శ్రీరాం చక్రవర్తి తన వర్గంతో మునుగోడు వేదికగా బిజెపి లోకి చేరుతున్నారని చెప్పకనే చెప్పినట్లు తెలుస్తోంది.

**హుస్నాబాద్ నుండి బిజెపి బరిలో బొమ్మ దిగనున్నాడా..?**

బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బిజెపి పార్టీలో చేరుతున్న తరుణంలో హుస్నాబాద్ నుండి బిజెపి బరిలో బొమ్మ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో బిజెపి కి బలం చేకూరుతుందని చెప్పొచ్చు. హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో బొమ్మ వర్గీయులుగా ఎవరు కొనసాగుతారో వేచి చూడాల్సిందే. బిజెపి పార్టీ నుండి హుస్నాబాద్ బరిలో బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పోటీ చేస్తే బొమ్మ గెలుపు ఖాయమని బొమ్మ చర్చించుకుంటున్నారు.

## ఖిలాషాపూర్‌లో బహుజన సమాజ్ పార్టీ అంబలి పంపిణీ

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** బహుజన విప్లవ యోధుడు, గెరిల్లా యుద్ధ సిద్ధ హస్తుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి సందర్భంగా ఖిలాషాపూర్ కేంద్రంగా బహుజన్ సమాజ్ పార్టీ "అంబలి పంపిణీ" కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకస్వామి మాట్లాడుతూ మనువాదం చేత ముక్కలు ముక్కలుగా విడగొట్టబడ్డ బహుజన సమాజాన్ని, ఆత్మగౌరవ పోరాటంతో ఒక్కటిచేసి దొరల గడీల్లో, దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని , ఆయన స్ఫూర్తితోనే బీఎస్పీ పార్టీ, బహుజన రాజ్యాధికార యాత్ర చేపట్టిందని, ఆనాడు పాపన్న తెచ్చిన బహుజన రాజ్యం కోసమే, బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, తన ఉన్నతమైన పదవి త్యాగం చేసి ప్రజల కష్టాల్లో, కన్నీళ్లలో పాలుపంచుకుంటూ పోరాటం చేస్తున్నారని, రాబోయేది ఖచ్చితంగా బహుజన రాజ్యమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకట స్వామి, బీఎస్పీ జనగామ జిల్లా ఇంచార్జ్ నిర్మలా రత్నం, బీఎస్పీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ సింగ్ నాయక్, బీఎస్పీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు రాజశేఖర్ గౌడ్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాహుల్ రాయ్,



స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి, రఘునాథ్ పల్లి మండల కన్వీనర్ జిలుకర దివాకర్, లింగాల ఘన్పూర్ మండల కన్వీనర్ భిక్షపతి, లింగాల ఘన్పూర్ మండల కో-కన్వీనర్ ప్యాట రాజు, జాఫర్గడ్ మండల కన్వీనర్ వంగాల కుమార్, స్టేషన్ ఘన్పూర్ సోషల్ మీడియా ఇంచార్జ్ అరుణ్ పాల్గొన్నారు.

### బండి సంజయ్ క్షమాపణ చెప్పాలంటూ

## నెహ్రూ పార్కు సెంటర్ లో సిపిఎం నిరసన

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర తెలియని మూరు?డు బండి సంజయ్ అని కమ్యూనిస్టుల త్యాగాలను అవహేళనగా చేస్తూ మాట్లాడిన బండి సంజయ్ పోరాటయోధులకు క్షమాపణ చెప్పాలని కమ్యూనిస్టులను విమర్శిస్తే సహించేది లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి హెచ్చరించారు. జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ సెంటర్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలంటూ ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేసి బండి సంజయ్ కు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కనక రెడ్డి మాట్లాడుతూ.... ఏ చరిత్ర లేని బీజేపీకి స్వాతంత్ర పోరాటాన్ని తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దేశంలో కలిసి ఉన్న ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న అని ఎద్దేవా చేశారు. ఓవైపు స్వదేశీ జపం చేస్తూ దేశ భక్తి ముసుగులో జాతి సంపద విదేశీ బహుళజాతి కంపెనీలకు కార్పొరేట్ శక్తులకు దొచి పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతోందని మండిపడ్డారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటివరకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలు తీసేయడం బిజెపి కే చెల్లిందన్నారు. బండి సంజయ్ పాదయాత్రలో ప్రజలకు ఏం సమాధానం చెబుతారని అధికార దాహంతో తెలంగాణ ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేందుకు పాదయాత్ర



చేస్తున్నారని అన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని ఎర్రజెండాను కమ్యూనిస్టులను విమర్శిస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య సింగారపు రమేష్ సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, భూక్య చందు నాయక్, పి. ఉపేందర్, ఎండి అజారుద్దీన్, నాయకులు కళ్యాణం లింగం, పి కళ్యాణి, దడిగే సందీప్, బురానుద్దీన్, కే. సాయి కుమార్, కళ్యాణ్, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

### అనిల్ పుట్టినరోజు వృద్ధులకు బియ్యం పండ్లు పంపిణి

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** జనగామ మండలం వడ్లకొండ ఉపసర్పంచ్ జి. అనిల్ పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యాన్ని, బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేసి గురువారం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ నేటి యువత సమాజ సేవ లక్ష్యంగా వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషమని, కేకులకు వృధా ఖర్చు చేయకుండా డబ్బులను ఆకలితో అల్లాడుతున్న వృద్ధులకు బియ్యాన్ని బ్రెడ్ పంపిణీ చేసి జరుపుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఈ



కార్యక్రమంలో బోట్ల సాయి, మరిగడి ఉప సర్పంచ్ నాగరాజు, అశోక్ ముదిరాజ్, తెల్లురు వెంకట్, ధర్మదర్, వెంకటేష్, దాస్, శ్రీకాంత్, కర్ణాకర్, ప్రకాష్, మహేష్, వసంత్, రమణా, జింకల రాజు, రాఖి పాల్గొన్నారు.

## గాంధీలో మొక్కలు నాటిన వైద్యులు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గాంధీ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. రాజారావు, డిప్యూటి సూపరింటెండెంట్ ప్రొ.శోభన్ బాబు, గాంధీ టీజీజీడీఏ ప్రెసిడెంట్ ప్రొ. ఎస్. రాజేశ్వర్ రావు, ఓఎస్ విజయభాస్కర్, టీఎన్జీవో సెక్రటరీ కె. యాదిలాల్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులను సన్మానించిన టీ.ఆర్.ఎస్. నేత సాయి నిఖిల్

**సికింద్రాబాద్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ బన్సీలాల్ పేట డివిజన్



లో గత ఆదివారం జరిగిన శ్రావణమాస బోనాలు విజయవంతం కావడంలో ప్రముఖ పాత్ర పోషించిన గాంధీ నగర్ పోలీసులను టీ.ఆర్.ఎస్ యూత్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. బోనాల వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన ఇన్ స్పెక్టర్ మోహన్ రావు, ఎస్.ఐ. జీవన్ రెడ్డి, ఎస్.ఐ కావ్య లను టీ.ఆర్.ఎస్. యువజన విభాగం నాయకుడు కుర్మ సాయి నిఖిల్ శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ కు చెందిన తెరాస నాయకులు ఎండీ. అబ్బాస్, పసుల మురళి కృష్ణ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.





ఇబ్రహీంపట్నం, డబ్బ, గోధూర్, వర్ష కొండ లలో ఘనంగా జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు. పాల్గొన్న నేరెళ్ల సుభాష్ గౌడ్, సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఎంపిటిసి రాములు, కో ఆప్షన్ సభ్యుడు ఏలేటి చిన్నారెడ్డి, సింగల్ విండో చైర్మన్ బద్దం గోపి, ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## 75 స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల సందర్భంగా ఆటల పోటీలు

**మల్లాపూర్ ఆగస్టు 18 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం పరిధిలోని



ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలల చే 75 స్వతంత్ర దినోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహిస్తున్న ఆటల పోటీలు మండల స్థాయి పోటీలు జడ్.పి.హెచ్.ఎస్, సాతారం లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్ ఆటల పోటీలను నిర్వహించారు. మండల పీఈటీలు పాల్గొని ఆటలు ఆడించారు. ఇట్టి కార్యక్రమంలో సాతారం సర్పంచ్, ఎంపీటీసీ, హై స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్, తెలంగాణ టీచర్స్ యూనియన్ టీటీయు జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, పిఈటీలు నర్సయ్య, శ్రీకాంత్, రాజేష్, విక్రమ్, రాజశేఖర్, గోవింద్ నాయక్, రాధ, పురుషోత్తం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కేంద్రంలో తీజ్ ఉత్సవాలు

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో తీజ్ ఉత్సవాలు కౌన్సిలర్ అనిత వాంకుడోతు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొని బంజారాలు భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు గోధుమలను అమ్మవారి గా భావించి వేడుకని



జరుపుకోవడం వీరికి సృష్టి కల్పించిన వరమని అన్నారు. గురువారం తో తొమ్మిదవ రోజు చేరిన తీజ్ ను బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేయడంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంగోపాల్, కౌన్సిలర్ లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ సిద్దిలింగం, అజ్మీరా స్వామి నాయక్, దేవి, నరహరి, నవత, మాన్యానాయక్, చోక్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

**కొడిమ్యాల ఆగస్టు 18 ( ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుడు




నేతాజీ సుభాష్ చంద్రబోస్ 78వ వర్ధంతిని ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు, పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి మాట్లాడుతూ... నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆగస్టు 18, 1945 సంవత్సరంలో చనిపోయినాడని, దేశ స్వాతంత్రం కోసం కృషి చేసి, స్వాతంత్రం రాకముందే మరణించిన గొప్ప వ్యక్తి నేతాజీ అని కొనియాడారు. స్వాతంత్రం కోసం కృషి చేసిన గొప్ప నాయకులలో ఇతను ఒకరని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవాలు సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఈరోజు రావడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు స్వర్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



చిగురుమామిడి ఎంపీడీవో కార్యాలయంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ మోబిన్ అహ్మద్, ఎస్సై దాస సుధాకర్, సూపరిండెంట్ ఖాజా మొయినొద్దీన్, గౌడ సంఘ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, ముంజ ప్రకాష్ గౌడ్ పాల్గొని నివాళులు అర్పించారు.



పొన్నం ప్రభాకర్ పాదయాత్ర కై ఎల్కతుర్తికి బయలుదేరిన మైసంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సంగం కిషన్, దాసరి రమేష్, బైరి పోచయ్య, పోలోజు సుదర్శన్, సతీష్ కుమార్, గోలి బాలయ్య, భాష్యంపెల్లి మధు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**గొల్లపల్లి ఆగస్టు 18(ప్రజా మంటలు):** మండలంలోని చిలువ్వకోడూర్ గ్రామానికి చెందిన కాంపల్లి లచ్చయ్య (44) అనే వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. టిఆర్ఎస్ లో సీనియర్ కార్యకర్త అయిన లచ్చయ్య ఈనెల 5వ తారీఖున జగిత్యాల నుండి తన ద్విచక్ర వాహనంపై చిల్వ కొడూర్ వస్తుండగా వాహనం అదుపుతప్పి పడిపోయాడు. తీవ్ర గాయాలైన లచ్చయ్యను జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ దగ్గర ఉండి ఆసుపత్రిలో అడ్మిట్ చేయించి ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి కూడా రెండు లక్షల ఎల్ఓసిని ఇప్పించారు. తలకు తీవ్ర గాయాలైన లచ్చయ్య గురువారం ఉదయం మృతి చెందారు. రాత్రి భార్య లచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాత్రి తెలిపారు.

# సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**తరిగొప్పుల ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** రాజరికం ఎవరి అబ్బా సొత్తు కాదు అని నిరూపించిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న, మండల కేంద్రంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు కళ్ళు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోచయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కళ్ళు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.... సర్వాయి పాపన్న బహుజన ఆరాధ్య దైవంగా పూజించ బడుతున్నారని అన్నారు. బహుజన సామ్రాజ్యం కోసం రజాకార్ల పాలన పై దండెత్తిన వీరుడు పాపన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా కార్యదర్శి జొన్నగొని సుదర్శన్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జొన్నగోని శ్రీనివాస్ గౌడ్, గోపా మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గోపా మండల కన్వీనర్ వంగ రామరాజు గౌడ్, గోప మండల ప్రధాన కార్యదర్శి నాగపురి కిషన్ గౌడ్, తాళ్లపల్లి మల్లేశం, జాగిరి రాజు, జాగిరి మల్లయ్య, కొయ్యడ శంకరయ్య, జాగిరి సత్యనారాయణ, రాజ కొమురయ్య, బండి విజయ్, కొయ్యడ చంద్రమౌళి, కొయ్యడ రాజు, మూల రాములు, జాగిరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబం పాలైన తెలంగాణ

- **తెలంగాణ సాధనలో పొన్నంతో పాటుగా ఆరుగురు కాంగ్రెస్ ఎం.పీ. లది కీలక పాత్ర**
- **మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**

**భీమదేవరపల్లి / ఎల్కతుర్తి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం కావాలని, తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం పాలైందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన పాదయాత్ర గురువారం ఎల్కతుర్తిలో ముగిసింది. అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షత వహిస్తూ, ఈ సభలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే, ఆ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని ప్రవీణ్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పొన్నంతో పాటుగా ఆరుగురు ఎంపీలు కీలకపాత్ర వహించారని ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. 75 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని, నేడు దేశంలో అప్రజాస్వామిక పాలన నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పొన్నం ప్రభాకర్ చేపట్టిన యాత్ర విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతీ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన సేవలను తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రైవేట్ పరం చేస్తుందని అన్నారు. సామాన్యుడు ముఖ్యమంత్రిని కలిసి తన సమస్యను విన్నవించుకునే భాగ్యం రాష్టంలో లేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రులు సామాన్యులు తమ సమస్యలను తెలుపుకునెందుకు రెండు, మూడు గంటల సమయం కేటాయించే వారని గుర్తు చేశారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీని అధికాంలోకి తీసుకు రావడానికి ప్రతి ఒక్క కార్య కర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రటరీ రుద్రరాజు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, టీపీసీసీ సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్, కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి బలరాం నాయక్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఒబిసి సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు సోహ్యేల్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు



అడ్లూరి లక్ష్మణ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కెడం లింగ మూర్తి, కరీంనగర్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరళ, కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నరెడ్డి, కరీంనగర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పడాల రాహుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి సత్యం, సంగీతపు శ్రీనివాస్, ఇనుగాల వెంకట్రాం రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్ తో పాటుగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ సిబ్బంది జీతాల పెంపు జీవో అమలు చేయండి

**డీఎంఈ కి ఏఐటీయూసి నేతల విజ్ఞప్తి**

**సికింద్రాబాద్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డుల జీతాల పెంపుకు సంబందించిన ప్రభుత్వ జీవోను అమలు చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈమేరకు వారు డీఎంఈ డా.కె.రమేశ్ రెడ్డిని కలసి తమ సమస్యను తెలిపారు. ఈనెల 17న తాము ఇచ్చిన నోటీస్ కు స్పందించిన డీఎంఈ ఈ రోజు తమను చర్చలకు పిలిచారని ఏఐటీయూసీ సిటీ ప్రెసిడెంట్ నర్సింహా తెలిపారు. జీవో నెంబర్ 60 ప్రకారం ఒప్పంద కార్మికుల జీతాలు రూ 15,600 చెల్లించాలని, ఈమేరకు జీడీఎక్స్ కాంట్రాక్టర్ టెండర్ అగ్రిమెంట్ లో కూడ ఉందని వారి డీఎంఈ దృష్టికి తీసుకెళ్ళారు. కాని సదరు జీడీఎక్స్ కాంట్రాక్టర్ తమకు ఇంకా పాత వేతనాలే ఇచ్చారని వారు ఫిర్యాదు చేశారు. టెండర్ నిబంధనాలను పాటించకుండా సదరు కాంట్రాక్టర్ సంస్థ కార్మికులకు కేవలం రూ 9,500 మాత్రమే జమ చేశారని వారు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం కార్మికులకు నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు , 16 ఆర్జిత సెలవులు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.యూసుఫ్, నగర అధ్యక్షులు నర్సింహ్మా లు డిమాండ్ చేశారు. ఇందుకు డీఎంఈ డా.కె.రమేశ్రెడ్డి స్పందిస్తూ...సిబ్బందికి కాంట్రాక్టర్లు తక్కువ జీతాలు వేస్తోన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై ప్రిన్సిపల్



సెక్రటరీతో మాట్లాడి, సంబందిత ఆసుప్రతి సూపరింటెండెంట్ లకు సర్క్యూలర్లు జారీ చేస్తామని , సదరు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేస్తామని, అవసరమైతే వారి కాంట్రాక్టులు సైతం రద్దు చేస్తామని ప్రతినిధి బృందానికి హామి ఇచ్చినట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు ఎండీ. యూసుఫ్, నగర్ అధ్యక్షులు నర్సింహా, ప్రధాన కార్యదర్శి హసీనాబేగం, నగర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మీబాయ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. కిష్టమ్మ, కార్యదర్శి సుధాకర్, కృష్ణ వేణి, సర్వేశ్వరరావు, రాధికా, పుష్పలత, సెక్యూరిటీ ప్రతినిధులు జంగయ్య, లావణ్య, అనురాధ తదితరులు పాల్గొనటం జరిగింది.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం టీడబ్ల్యూజేఎఫ్ పోరాటాలు

- **టిడబ్ల్యూజేఎఫ్ బలోపేతం కోసం కార్యాచరణ**
- **రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నం కిషన్ రెడ్డి**
- **తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జయపాల్**

**జగిత్యాల ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం టిడబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుత ఉద్యమాలు చేపడుతామని జిల్లా అధ్యక్షులు ఎన్. జైపాల్ అన్నారు. గురువారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో జైపాల్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ద్యావర సంజీవరాజు, జిల్లా కార్యదర్శి వెంకట రమణ లతో కలిసి జయపాల్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ బలోపేతం కోసం కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం జిల్లాకు చెందిన మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లను కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. జర్నలిస్టులకు కార్పోరేట్ స్థాయిలో వైద్య సౌకర్యం పొందేందుకుగాను రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



ను వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర బాధ్యుల సూచనల మేరకు సీనియర్ పాత్రికేయుడు ఎన్నం కిషన్ రెడ్డిని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మాకు రాజలింగం, గొరుమంతుల నారాయణ, గుర్రం చంద్ర శేఖర్ తో పాటు ఆముద లింగారెడ్డి, మామిడిపెల్లి లక్ష్మన్, భోగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో వాస్తవాలు చెప్పుతాం

**బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి**

**మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏనాడు పాల్గొనని అర్.ఎస్.ఎస్ వారసత్వ నాయకులు, అబద్ధాల యంత్రములో పుట్టి పెరిగి ప్రజలకు అబద్దాలు మాత్రమే చెప్పగల నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో అనేక త్యాగాలు చేసి అమరులైన పోరాట వీరుల గురించి తప్పుగా మాట్లాడే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు నోరుంది గదా అని మాట్లాడితే తెలంగాణ ప్రజలు బుద్ది చెబుతారని సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ శాసనసభ్యులు సి. హెచ్. రాజారెడ్డి అన్నారు. జనగామ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ%‰%. బండి సంజయ్ కమ్యూనిస్టులు ఎర్ర గులాబీలు అని చెప్పారంటే, ప్రజలకు గులాబీ పువ్వులంటే ఎంతో ప్రేమ, ఇష్టమనే గుర్తించి నందులకు సంతోషమని, మోడీ దేశాన్ని అమ్ముతుంటే,రాష్ట్రాన్ని అమ్మే అవకాశం బిజెపికి ఇమ్మని వేడుకొన్నారని, ప్రజలడిగిన ప్రశ్నలకు జవాబు లేదని, గోబెల్స్ వారసులుగా బయలుదేరిన అబద్ధాల




సంగ్రామ పాదయాత్ర ను ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.సీపీఐ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో అన్నీ వాస్తవాలు సెప్టెంబర్ ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మంగళంపల్లి జనార్ధన్, పాతురి సుగుణమ్మ, సొప్పరి సోమయ్య, జువారి రమేష్, కేమిది మల్లయ్య, చామకూర యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర శ్రావణి జయంతి సందర్భంగా తల్లిదండ్రులు ఎర్ర ఏలియా, మనీలా కుమారుడు ఎర్ర శ్రీనివాస్ మిత్రబృందం దీపక్, పాషా, హరి, క్రాంతి, జనగామ జిల్లా రాజరాజేశ్వరి అనాధాశ్రమం, వర్ధన్ ఆశ్రమంలో అన్నదానం. పాల్గొన్న జోగు భాస్కర్ రాజశేఖర్, నరేంద్రపవన్, సాయి, రంజిత్, నాని, దిలీప్, గుజ్జుల నలిన్, రోహిత్, మను.



# జిల్లా కేంద్రంలో నేడు క్రీడల నిర్వహణ

**జిల్లా విద్యాశాఖ అధికారి రాము**

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో




భాగంగా మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నేడు శుక్రవారం జిల్లాస్థాయి క్రీడలను జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాము తెలిపారు. విద్యార్థులకు మినీ స్టేడియంలోనూ విద్యార్థినులకు ధర్మకంచలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలోనూ ఏర్పాట్లు చేసినందున విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఉదయం 9:00 గంటల లోపు సంబంధిత కేంద్రాలలో హాజరుకావాలని సూచించారు.

# రఘునాథపల్లి మండల కేంద్రంలో సన్మానం

**రఘునాథపల్లి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్లా సోహెల్, ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు



నూతి శ్రీకాంత్ గౌడ్ కరీంనగర్ వెళ్తున్న క్రమంలో రఘునాథపల్లి మండల కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించిన రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ పేర్నె ఉషా రవి కురుమ, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్, రఘునాథపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇబ్రహీం పాష, ఎంపీటీసీ రచ్చ సోమనాదం, రాపోలు పృథ్వి, పిఎసిఎస్ డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కదారి రవి, రంగు రాజు.



రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గోపు శవ్ రెడ్డి గారి మామ బాసాని రాయపు రెడ్డి (84) మృతి చెందగా అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాష, పేర్నె రవి కురుమ, తుమ్మ ఆరోగ్య రెడ్డి.



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మండెల గూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు. పాల్గొన్న సర్పంచ్ ఉత్తెపు ఉమారాణి, గౌడ సంఘం అధ్యక్షులు భిక్షపతి గౌడ్, సంఘం నాయకులు

# జరసం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ యోదుడు, బహుజన



రాజ్య స్థాపనకై పోరాడి మొగల్ కోటను జయించిన ఖిలాషాపురం వీరుడు, జనగామ ప్రాంత ముద్దు బిడ్డ, సర్వాయి పాపన్న అని జనగామ కవులు పేర్కొంటూ నివాళులర్పించారు. జనగామ రచయితల సంఘం జనగామ అధ్వర్యంలో జనగామ మండలం పెంబర్తిలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కవులు మాట్లాడుతూ బహుజన నాయకుడు పాపన్న పోరాటం చిరస్మరణీయమని అన్నారు. పాపన్న పోరాట స్పూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఎం.పి.టి.సి అంబాల రవి, జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, చరిత్ర పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, పుల్లయ్య కళా నిలయం వ్యవస్థాపకులు మసురం రాజేంద్రప్రసాద్, టిపా అధ్యక్ష, కార్యదర్శులు టి. రామచంద్రం, చిలుమోజు సాయికిరణ్, మల్యాల జనార్ధన చారి, అంబాల శివ నాథ్ గౌడ్, సంతోష్, జి. నర్సయ్య, బైరు బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు సట్ల రాంబాబు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నుండి గౌడ సంఘ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా గౌడ నాయకులు రాంబాబు, పృథ్వీ రాజ్ మాట్లాడుతూ, 300 సం.ల క్రితం మొగలాయిలను, పెత్తందారులను అణిచివేసి తెలంగాణలో ఉన్న 7 కోటలను స్వాధీనం చేసుకున్న ధీరుడు మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలు

**జగిత్యాల ఆగష్టు 18 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో సర్దార్ సర్వాయి గౌడ్ పాపన్న372 వ జయంతి వేడుకలలో జగిత్యాల జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ జి. రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, అడిషనల్ కలెక్టర్ లత తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు పాపన్నను చరిత్రలో లేకుండా చేశాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో పాపన్న జయంతిని ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహిస్తుంది. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని సముచితంగా గౌరవించుకుంటున్నదని జెడ్పీ చైర్ పర్సన్ అన్నారు. లండన్ లోని కేం బ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు చరిత్రను పొందుపర్చారన్నారు. కుల వృత్తుల పై ఆధారపడి జీవిస్తున్న వారు ఆత్మగౌరవంతో బతకాలనేది ప్రభుత్వ లక్ష్యం. చరిత్రలో నిలిచిన అనేక మంది మహానీయులను తెలంగాణ ప్రభుత్వం తగు రీతిలో గౌరవించేలా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు వివిధ మండలాల గౌడ్ సంఘం అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళల పరుగు పందెంలో 'పల్లవి'కి ప్రథమ బహుమతి

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** స్వతంత్ర భారత 75 వజ్రోత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళల ఆటల పోటీలో పరుగు పందెంలో చెంచారపు పల్లవికి ప్రథమ బహుమతి లభించింది. జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ పోకల జమున చేతుల మీదుగా పల్లవి బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా చెంచారపు పల్లవి ని పలువురు అభినందించారు.



## కృష్ణాష్టమి వేడుకలు
### అలరించిన చిన్నారుల వేషధారణలు

**జగిత్యాల ఆగస్టు 18 ( ప్రజామంటలు):** శ్రీకృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని బచ్పన్ పాఠశాలతో పాటు పలు ప్రయివేటు స్కూళ్ళల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేడు కృష్ణాష్టమి ఉండగా ముందుగానే జగిత్యాలలో పాఠశాలల నిర్వాహకులు కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల సూచనల మేరకు తల్లి తండ్రులు పిల్లలకు ఇంటివద్దనే వేశాధారణల అలంకరణ చేసి పంపించారు. నర్సరీ చదివే పిల్లలు టీ.అక్షారెడ్డి, రిశ్వికతో పాటు తదితరులు ధరించిన వేషాలతో స్కూళ్ళల్లో పాటలు పెట్టి డ్యాన్సులు చేయించగా వారు ఉత్సాహంగా, ఉషారుగా పాల్గొన్నారు. కృష్ణుడు, గోపికల వేశాదారణలు, చిన్నారుల ఆట పాటలు అందరిని అలరించాయి. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిల్లలు కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.



## పోరాట యోధుల ఆశయాలను కొనసాగించాలి

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** పోరాట యోధులను స్మరించుకుంటు వారి ఆశయాలను కొనసాగించాలని జడ్పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి ఉత్సవం వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య, జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న చిత్ర పటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు చెపితేనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గుర్తుకొస్తారన్నారు. పన్నుల పేరుతో పేదలని హింసిస్తున్న సమయంలో గౌడ కులస్తుడిగా కల్లుగీత కార్మికుడిగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్ కు చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తిరుగుబాటు చేసి మహా నాయకుడిగా ఎదిగారని జఫర్గడ్, ఖిలాషాపూర్ కోటలను స్వాధీనపరచుకొని కులాల కతీతంగా బహుజన వీరులకు నాయకుడిగా ఎదుగుతూ పేదల పక్షాన నిలబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జడ్పీ సీఈవో విజయలక్ష్మి డిఆర్డిఎ పిడి రాంరెడ్డి ఆర్డీవో మధుమోహన్ గౌడ సంఘ నాయకులు మేకపోతుల ఆంజనేయుల గౌడ్, బూడిద గోపి, యాదగిరి గౌడ్, మూల వెంకటేశం గౌడ్, ఉప్పలయ్య రమేష్, నాగన్న, వెంకట మల్లయ్య, నామాల శ్రీను, కల్లుగీత కార్మికులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన ఎన్నారై 'అంకం మధు'

**లక్ష రూపాయలు విరాళం**

**కొడిమ్యాల ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మహారాజ పోషకులుగా (1,00,000/) లక్ష రూపాయలు ఇచ్చిన దాత అమెరికాలో స్థిరపడిన అంకం మధు దేవాలయం నిర్మాణంను మొట్టమొదటిసారిగా సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరికి అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి మంగళ శాసనములు తెలపడం జరిగింది. వీరితోపాటు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దళిత చిన్నారిని ఇంద్ర కుమార్ మెగ్వాల్ హత్య చేసిన ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి

**ఎంఎస్పి పార్టీ జనగామ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ**

**జనగామ ఆగస్ట్18 (ప్రజామంటలు):** రాజస్థాన్‌లో కుండలోని మంచి నీళ్లను తాగాడనే నెపంతో దళిత చిన్నారి ఇంద్ర మెగ్వాల్ అగ్రవర్ణ ఉపాధ్యాయుడు దారుణంగా కొట్టి చంపడం అమానుషమని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఎస్పి పార్టీ జనగామ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జనగామ మండల నాయకులు పాలమాకుల శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జనగామ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.... కులం గురించి తెలిసే వయస్సు కూడా లేని దళిత చిన్నారి హత్య దేశానికి సిగ్గు చేటని అన్నారు. ఇంద్ర మేగ్వాల్ మృతి 75 ఏండ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాల మీద నెత్తుటి మరకగా మిగిలిందని అన్నారు. దళితులకు కనీసం అందరూ తాగే కుండలోని నీళ్లు తాగే స్వేచ్ఛలేని 75 ఏండ్ల స్వాతంత్ర్యం ఎవరి కోసం వచ్చినట్లు ఇంద్ర మేగ్వాల్ కుటుంబానికి రాజస్థాన్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి స్వాతంత్ర్య వజ్రోత్సవాల ప్రసంగంలో దళిత చిన్నారి మృతిని ప్రస్తావించకపోవడం దారుణమని వచ్చే 25 ఏండ్ల భారత ప్రయాణానికి సంబంధించి 5 అంశాలను ప్రస్తావించిన ప్రధానమంత్రి ఆ 5 అంశాల్లో సామాజిక సమానత్వం కుల నిర్మూలన లేకపోవడం సరైంది కాదని అన్నారు. దేశ వ్యాప్తంగా దళితుల మీద జరుగ అత్యాచార లకు ఆకృత్యాలను అరికట్టడంలో విఫలమైందన్నారు. అంటరానితనాన్ని ని రాసిన చట్టాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. దళితులకు



రక్షణ కల్పించి, ఇంద్ర మేగ్వాల్ కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేద మరణం జాతీయ సమస్యగా మారుతుందని గౌరవ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గిరిజన బలహీన వర్గాల సంఘాలను కూడగట్టి జాతీయస్థాయిలో ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రగాళ్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జనగామ జిల్లా కో కన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ, మైసయ్య, సమ్మయ్య, ఎంఎస్పి పార్టీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సందేన రవీందర్ మాదిగ, అంబేద్కర్, వి.హెచ్.పి.ఎస్. నాయకులు బిర్రు నాగేష్, వెంగల్ నగేష్, ఎం.ఎస్.పి నాయకులు పాకాల కుమారస్వామి, కంటి రాము, గండి సురేష్, గుండాల యాదగిరి, మధు, జోగు కృష్ణ, రాజు, చందు పాల్గొన్నారు.

## క్రొవ్వొత్తులతో ఇంద్రకుమార్ మెగ్వల్‌కు నివాళులు

**ధర్మపురి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జిల్లపెల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో ఇంద్ర కుమార్ మెగ్వల్ కు కొవ్వత్తులతో నివాళు లర్పించారు. నియోజకవర్గ అధ్యక్షులు దీకొండ మహేందర్ మాదిగ మాట్లాడుతూ రాజస్తాన్ రాష్ట్రం జలోర్ జిల్లాలో ఉన్న సురానా అనే గ్రామంలో జూలై 20న ఒక ప్రైవేటు స్కూలులో చదువుతున్న 9 ఏళ్ల బాలుడు.. స్కూల్లో ఉన్న నీటి కుండలోని నీళ్లు తాగాడు. ఈ విషయం తెలుసుకున్న ఈ స్కూల్లోని టీచర్ చైల్ సింగ్ విద్యార్థిని చావగొట్టాడు తీవ్రంగా గాయపడ్డ విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రోజు ప్రాణాలు కోల్పోయాడు సమానత్వం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అని బుద్ధులు నేర్పే బడిలో ఇలా జరగడం దారుణం అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళైన అంటరానితన నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ నాయకులు విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిల్ల రవి కుమార్ బీజేపీ నాయకులు, నాయకులు బొల్లారపు పోచయ్య, చిట్యాల లచయ్య, బత్తిని కమలాకర్, బత్తిని నర్సయ్య, ముదుసుల నర్సయ్య, పుదూరి తిరుపతి, బొల్లారపు రామన్న, బత్తిని రాజన్న, మురుగుంటి రాజు, శ్రీనివాస్, ముప్పట్ల లక్ష్మణ్, శేఖర్, పులి లక్ష్మణ్ నాయకులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్వాయి పాపన్న

**జెడ్పీ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి**

**చిల్పూర్ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మండలంలోని



చిన్నపెండ్యాల గ్రామం నందు గురువారం రోజున వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని వేడుకలను జరిపించిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %డ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి, ఈ వేడుకలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, యంపిటిసి ఉమా సమ్మయ్య, గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపెల్లి బొందయ్య, నాయకులు ఇల్లందుల సుదర్శన్, జగన్నాథం మరియు గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "సెల్ ఫోన్లు వద్దు - క్రీడలు ముద్దు"

**మండల స్థాయి క్రీడోత్సవాల సందర్భంగా ఎంపీపీ జక్కుల అనిత**

**భీమదేవరపల్లి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో గురువారం వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మండల స్థాయి క్రీడలు నిర్వహించారు. క్రీడలను ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్,



ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జక్కుల అనిత మాట్లాడుతూ, సెల్ ఫోన్లు వద్దు క్రీడలు ముద్దు అనే నినాదంతో నేటి యువత ముందుకు వెళ్లాలని అని అన్నారు. ఆటలు ఆడడం వలన ఫిట్నెస్ సమస్యలు రావని అని అన్నారు. ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ఆటల పోటీలపైన మక్కువ చూపాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానమని అన్నారు. జిల్లా స్థాయి వాలీబాల్ విజేతలుగా భీమదేవరపల్లి టీమ్, యూత్ 200 మీటర్ల లాంగ్ జంప్ లో మొదటి బహుమతి ములుకనూర్ కు చెందిన రాహుల్, రెండవ బహుమతి శివమణి అందుకున్నారని తెలిపారు. 100 మీటర్ల పరుగు పందెంలో దయాకర్ రెండో స్థానంలో నిలువగా, 200 మీటర్ల పరుగు పందెంలో ఏ. శ్రీకాంత్ రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. క్రీడాకారులందరిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు మర్పాటి మహేందర్ రెడ్డి, జక్కుల రాజు, చంటి, కర్నాకర్ వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడి జయంతి వేడుకలు

**జనగామ ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 372 వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రేఖా రాజు, ఎంపీటీసీ రవి,గ్రామ సెక్రెటరీ ప్రఫుల్ రెడ్డి, బీఎస్పీ జిల్లా నాయకులు నిర్మాల రత్నం, పెంబర్తి గౌడ సంఘం అధ్యక్షుడు బైరి బాల్ రాజ్, సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ అధ్యక్షుడు అంబాల సంపత్ గౌడ్, ఉపాధ్యక్షుడు–గౌరవ అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్, గోపగాని అంజయ్య గౌడ్, సత్తయ్య, యాదగిరి, రవి, వార్డు మెంబర్లు ఎండి ఇబ్రహీం, సంకటి ఎల్లమ్మ తదితరులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కంతిరి ప్రేమ్ సాగర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గోనెల కుమార్, కరుణాకర్, శివయ్య, వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుజ్జుల సంపత్,సల్లగురుగుల బిక్షపతి, ఆవుల రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికి సర్పంచ్ అంబాల ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బహుజన వీరుడి స్ఫూర్తితో బహుజనుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటు పడుతూ, బహుజనులంత ఐక్యంగా ఉండి బహుజన ఐక్యతను చాటాలని అన్నారు.

## పొన్నం పాదయాత్రను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు

**చిగురుమామిడి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** ఆజాదీకా అమృత్ ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో



క్విట్ ఇండియా రోజున కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ చౌరస్తా నుండి హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రం వరకు 135కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేసి గురువారం రోజున నిర్వహించిన ముగింపు సభ వరకు పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల బతుకులు మార్చడమే ధ్యేయంగా పొన్నం ప్రభాకర్ పాదయాత్ర నిర్వహించారని వివరించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేసిన పాదయాత్రను విజయవంతం చేసినందుకు హర్షనీయమన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత, చిగురుమామిడి ములుకనూరు గ్రామశాఖ అధ్యక్షులు పూల లచ్చిరెడ్డి, పూదరి వేణు, నాయకులు పొన్నం సంపత్, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, అనువోజు బాలకృష్ణాచారి తదితరులున్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో రక్తదాన శిబిరం

**భీమదేవరపల్లి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** మండలానికి చెందిన 43 మంది యువకులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. 75 సంవత్సరాల వజ్రోత్సవ స్వాతంత్ర వేడుకలలో వరంగల్ పోలీస్ కమీషనర్ డా. తరుణ్ జోషి ఉత్తర్వుల మేరకు గురువారం అడిషనల్ డీసిపి అశోక్ కుమార్, కాజీపేట ఏసిపి పి.శ్రీనివాస్, ఎల్కతుర్తి సిఐ ఎస్. శ్రీనివాస్, ములుకనూర్ ఎస్.ఐ. ఏ.ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో హసన్ పర్తిలోని సాయిని గార్డెన్స్



లో నిర్వహించిన "రక్తదాన శిబిరం" లో పాల్గొన్నారు. హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి, హోమ్ గార్డ్ రవిలు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు చెందిన 43 మంది యువకులను "రక్తదాన శిబిరం" పాల్గొనేలా చేసి శిబిరాన్ని విజయవంతం చేశారు. వీరితో పాటు వంగర పిఎస్ కు చెందిన 12 మంది యువకులు సైతం శిబిరంలో పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ఏసిపి అభినందించారు.

## బిజెపి మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రకు తరలి వెళ్లిన నర్మెట్ట బిజెపి నాయకులు

**నర్మెట్ట ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు



బండి సంజయ్ మూడో విడత ప్రజా సంగ్రమయాత్ర జనగామ కు విచ్చేసిన సందర్భంగా నర్మెట్ట మండలం నుండి ప్రతి గ్రామం నుండి బండి సంజయ్ మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రలో అడుగులో అడుగు వేయడానికి బయలుదేరిన నర్మెట మండల బిజెపి నాయకులు అనంతరం రాజు నాయక్ మాట్లాడుతూ.... నియంతృత్వ, కుటుంబ, అవినీతి పాలనను అంతం చేయడానికి ప్రజా సంగ్రామ యాత్ర బండి సంజయ్ చేస్తున్నారు అని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు భూతు అధ్యక్షులు ప్రతి గ్రామం నుండి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పిటిషన్ తిరస్కృతి పట్ల హర్షం

**ధర్మపురి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** 2018 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విషయంలో తనకు న్యాయం జరిగిందని, న్యాయం చేయాలని కోరుతూ



పరాజితులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోర్టును ఆశ్రయించగా, ఫలితాల రికౌంటింగ్ ఆపాలని కోరుతూ, మంత్రి కొప్పుల ఈశ్వర్ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ డిస్మిస్ కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధర్మపురి పట్టణంలో నియోజక వర్గ పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని నంది చౌక్ వద్ద టపాకాయలు కాల్చి, స్వీట్స్ పంపిణీ చేశారు. ధర్మపురి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగన భట్ల దినేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజక వర్గం లోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**ధర్మపురి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** ధర్మపురి పట్టణంలో ధర్మపురి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ పాల్గొన్న కార్యక్రమంలో, గౌడ కుల సంఘ నాయకులు పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. సీనియర్ నాయకులు పెరుమాళ్ళ ఎల్లా గౌడ్, సుదవెని నర్సా గౌడ్, శివ లింగు లక్ష్మీ నర్సయ్య, గడ్డం బాలరాజు, తిరుపతి గంగాధర్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవిత భీమా ఆధ్వర్యంలో వజ్రోత్సవ ర్యాలీ

**ధర్మపురి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో



భాగంగా, ధర్మపురి జీవిత బీమా కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం ధర్మపురి క్షేత్రంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్లు , ప్రభుత్వ ఉద్యోగులు, కలిసి నిర్వహించిన ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ జండా ఊపి ప్రారంభించారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఇందారపు రాంకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టిబాబు, వ్యవసాయ చైర్మన్ అయ్యోరి రాజేష్ , దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారాపు రామన్న, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎస్బిఐ మేనేజర్ వెంకటేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ, ఎల్ఐసి డివోలు, ఏజెంట్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో ముగుస్తున్న పాదయాత్ర

**ఎల్కతుర్తి ఆగస్ట్ 18 (ప్రజామంటలు):** పది రోజుల వ్యవధిలో దాదాపు 135 కిలోమీటర్ల పాదయాత్ర నేటితో ముగిసినది. ఆనాడు స్వాతంత్రం తీసుకు వచ్చినది కాంగ్రెస్ పార్టీ అని ఈనాడు తెలంగాణ సాధించినది కాంగ్రెస్ పార్టీని కొన్ని అధికార పార్టీలు దీన్ని మభ్యపెడుతూ మేమే సాధించామని నట్టుగా ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ పార్టీని అనగా



తొక్కాలని టీఆర్ఎస్ బీజేపీలు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు ఇందులో పాల్గొన్నవారు జీవన్ రెడ్డి బలరాం నాయక్ నాలుగు జిల్లాల డిసిసి అధ్యక్షులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎల్కతుర్తి కాంగ్రెస్ ప్రెసిడెంట్ సంతజి ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సీనియర్ నాయకుడు పాక రమేష్, దామెర సర్పంచ్ రవీందర్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగినది ఇందుకుగాను రానున్న రోజులలో సెంట్రల్ లో స్టేట్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com